


# ఎల్లో సింగం
# YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 228 | పేజీలు 8 | వెల 4/- | సోమవారం 4 ఆగష్టు 2025




# బల్లికురవ క్వారీ ఘటనపై సీఎం తీవ్ర దిగ్భ్రాంతి

- ఆరుగురు కార్మికుల మృతి, పలువురు గాయాలు
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, పలువురు మంత్రులు తీవ్ర విచారం
- గాయపడినవారికి మెరుగైన వైద్యం అందించాల ఆదేశాలు
- పునరావృతం కాకుండా తగ్గ జాగ్రత్తలు తీసుకోవాలి




**బాపట్ల, ఆగస్టు 3(ఎల్లో సింగం):** బాపట్ల జిల్లా బల్లికురవ గ్రామంలోని ఓ ప్రైవేట్ గ్రానైట్ క్వారీలో శనివారం చోటుచేసుకున్న ఘోర ప్రమాదం రాష్ట్రాన్ని తీవ్రంగా కలచివేసింది. క్వారీలో రాళ్లు కూలి పడిన ఘటనలో ఆరుగురు కార్మికులు మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఘటన స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. గాయపడినవారిని స్థానిక ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

ఈ ఘటనపై సీఎం నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాద స్థలంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడినవారికి అత్యుత్తమ వైద్యం అందించాలనే ఆదేశాలను సంబంధిత అధికారులకు జారీ చేశారు. అలాగే, ప్రమాదంపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని సూచించారు.

విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ, ఈ ప్రమాదంలో రోజువారీ కూలీలు మృతి చెందడం ఎంతో బాధాకరమన్నారు. వారి కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఆయన చెప్పారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కూడా ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ఆరుగురు కార్మికులు మరణించడం అత్యంత దురదృష్టకరం. బాధిత కుటుంబాలకు పూర్తి మద్దతు ఇస్తామని తెలియజేస్తున్నాం. గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించాం" అని అన్నారు.

రవాణా, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ ప్రమాదాన్ని తీవ్రంగా ఖండించారు. కార్మికుల మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన ఆయన, "ఈ తరహా ప్రమాదాలు తిరిగి జరగకుండా చర్యలు తీసుకోవాలి" అని అన్నారు. భద్రతా ప్రమాణాలపై సమగ్ర పరిశీలన జరపాల్సిన అవసరం ఉందన్నారు.

జిల్లా ఇంచార్జి మంత్రి కొలుసు పార్థసారథి సంఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీలతో టెలిఫోన్ ద్వారా మాట్లాడారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. "ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని కలెక్టర్‌కు ఆదేశించాం. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తుంది" అని తెలిపారు.

మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి కూడా స్పందించారు. "ఈ ప్రమాదం వల్ల ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు.

ప్రస్తుతం అధికారులు ఘటనా స్థలంలో మైనింగ్, రెవెన్యూ, హెల్త్ శాఖల సహకారంతో సహాయక చర్యలు చేపడుతున్నారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు పరిశీలన ప్రారంభించారు. క్వారీలో భద్రతా జాగ్రత్తలు పాటించారా లేదా అన్న దానిపై ప్రశ్నలు ఎదురవుతున్నాయి. ఈ ఘటనకు బాధ్యులపై చర్యలు తీసుకునే ప్రక్రియ ప్రారంభమైనట్లు సమాచారం.

## ఏపీ మద్యం పాలసీ.. పక్కరాష్ట్రాల నుంచి ప్రశంసలు

*- మంత్రి కొలుసు పార్థసారథి*



- నాణ్యమైన మద్యం అందుబాటులోకి.. అక్రమ రవాణాకి చెక్
- గత ప్రభుత్వ మద్యం స్కాంలతో 30 వేల ప్రాణాలు బలయ్యాయి
- త్రిబుల్ ఎక్స్, బూమ్ బూమ్ మాదిరి కల్తీ బ్రాండ్లకు ముగింపు
- విదేశీ బ్రాండ్లు తక్కువ ధరకే లభ్యం
- లిక్కర్ స్కాం డిల్లీ స్కాం కంటే 10 రెట్లు భారీ కొలుసు వ్యాఖ్య
- విషపూరిత మద్యం తాగి యువత ఆత్మహత్యలు
- గత ప్రభుత్వానికి మద్యం కమీషన్లు, ప్రజలకు విషపానం
- పేదల ప్రాణాలతో చెలగాటం ఆగాలి.. సిట్ విచారణ కొనసాగుతుంది
- సాంకేతిక ఆధారంగా నిజాలు వెలుగులోకి

### చంద్రబాబు గట్టిగా దృష్టిపెడితే
## వైసీపీ అడ్రస్ గల్లంతే

- ఇంతకుముందున్న చంద్రబాబు కాదని వైసీపీ గ్రహించాలి
- జగన్ హయాంలో పరిశ్రమలూ లేవు.. ఉద్యోగాలూ లేవు!
- ప్రజల భవిష్యత్ కోసం వైసీపీ అభిమానులు మారాలి
- అధికారం కోసమే గ్రామాల్ని తుంచిన వైసీపీ
- వైసీపీ నేతలు బ్యాంకుల్ని కూడా మోసం చేశారు
- సిగ్గు లేక ప్రజలముందుకు రావడం విడ్డూరం
- జగన్ పాలనలో యువత తలవంచుకుంది: ప్రత్తిపాటి
- చంద్రబాబు అమలు చేస్తున్న సూపర్ 6తో వైసీపీ చెక్
- చంద్రబాబు నాయకత్వమే భవిష్యత్‌కి హామీ

## 15 లోగా మెగా డీఎస్సీ ఫలితాలు

**- 16 నుంచి సర్టిఫికెట్ల పరిశీలన.. నెలాఖరుకు పోస్టింగ్**
**- 16,347 మంది టీచర్లకు వారాంతాల్లో శిక్షణకు ప్రణాళిక**




**అమరావతి, ఆగష్టు 3(ఎల్లో సింగం):** మెగా డీఎస్సీ–2025 ఫలితాలను ఈ నెల 15లోగా విడుదల చేయాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. 16 నుంచి సర్టిఫికెట్ల పరిశీలన ప్రారంభించనుంది. క్రీడల కోటాలో ఉన్న 421 పోస్టులకు సంబంధించిన వివరాలు ఇంకా శాప్ నుంచి అందలేదు. అవి రాగానే జిల్లాల్లో కటాఫ్ మార్కులు ప్రకటి స్తుంది. ఈలోగా మార్కుల నార్మలైజేషన్ ప్రక్రియ పూర్తిచేస్తారు. నెలా ఖరు నాటికి కొత్త టీచర్లకు పోస్టింగులు ఇవ్వాలని పాఠశాల విద్యాశాఖ యోచిస్తోంది. కాగా, కొత్తగా వచ్చే 16,347 మంది ఉపాధ్యాయులకు వారాంతాల్లో శిక్షణ ఇవ్వాలని యోచిస్తోంది. సాధారణంగా ఈ శిక్షణ పోస్టింగ్లకు ముందే పూర్తిచేస్తారు. ఇప్పటికే విద్యా సంవత్సరం ప్రారంభం కావడం, చాలా పాఠశాలల్లో టీచర్ల కొరత ఏర్పడటంతో నాలుగైదు శని, ఆదివారాల్లో శిక్షణ ఇవ్వాలని అధికారులు భావిస్తున్నారు. మొత్తంగా సెప్టెంబరు మొదటి వారం నుంచే కొత్త టీచర్లు పాఠశాలల్లో చేరనున్నారు.

## జగన్‌లో భయం.. కూటమి సంక్షేమమే కారణం!

- జగన్‌కు కూటమి ఫలితాలు గుబులు
- వ్యక్తిగత దూషణలతో జగన్ దిగజారుడు రాజకీయం
- చంద్రబాబు విజయంపై జగన్ ఫ్రస్టేషన్
- రౌడీల ఇళ్లకు పరామర్శేనా?
- సంక్షేమం చూసి తట్టుకోలేని జగన్
- కూడలివాళ్లపై దిగజారి మాట్లాడిన జగన్
- జగన్ మాట్లాడేది ప్రజల సమస్యలపై కాదు
- ప్రజల మద్దతు కోల్పోయిన జగన్.. వ్యాఖ్యలే సాక్ష్యం
- నీచ రాజకీయాలకు ప్రజలు తలొద్దరు

# జగన్‌లో భయం.. కూటమి సంక్షేమమే కారణం!

- జగన్‌కు కూటమి ఫలితాలు గుబులు
- వ్యక్తిగత దూషణలతో జగన్ దిగజారుడు రాజకీయం
- చంద్రబాబు విజయంపై జగన్ ఫ్రస్టేషన్
- రౌడీల ఇళ్లకు పరామర్శేనా?
- సంక్షేమం చూసి తట్టుకోలేని జగన్
- కూడలివాళ్లపై దిగజారి మాట్లాడిన జగన్
- జగన్ మాట్లాడేది ప్రజల సమస్యలపై కాదు
- ప్రజల మద్దతు కోల్పోయిన జగన్.. వ్యాఖ్యలే సాక్ష్యం
- నీచ రాజకీయాలకు ప్రజలు తలొగ్గరు
- సమాచార మంత్రి కొలుసు పార్థసారథి



**మంగళగిరి, ఆగష్టు 3(ఎల్లో సింగం):** కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని తట్టుకోలేకే జగన్‌లో భయం, ఫ్రస్టేషన్ పెరిగిపోయిందని గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. జగన్ మాట్లాడే భాష, చేపట్టిన పరామర్శ పర్యటనలన్నీ దారి తప్పిన రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు.

'నేనూ సుమారు మూడు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నాను. నా తండ్రి సైతం ఎమ్మెల్యేగా, ఎంపీగా పని చేశారు. రాజకీయాలను చాలా దగ్గరగా చూస్తూ ఎదిగిన వ్యక్తిని. కానీ, జగన్‌రెడ్డి అనుసరిస్తున్న విధ్వంసకర రాజకీయం, వైసీపీ దౌర్భాగ్య విధానాలు, ఆ పార్టీ నేతల అనుచిత వైఖరులు.. ఇలాంటి రాజకీయ వాతావరణం రాష్ట్రంలో ఏనాడూ చూడలేదని మంత్రి కొలుసు ఆందోళన వ్యక్తం చేశారు.

రాష్ట్ర రాజకీయాలలో –విపక్ష పార్టీలు ప్రభుత్వాలను ఘాటుగా విమర్శించినా.. వ్యక్తిగత దూషణలకు పాల్పడిన సందర్భాలు లేవు. కించపరిచే విధంగా, అప్రజాస్వామికంగా మాట్లాడిన తీరూ ఎక్కడా చూడలేదు. అధికారపక్షాన్ని కించిపర్చడం కోసం అరాచక శక్తులని ప్రోత్సహించిన రాజకీయాలూ ఎప్పుడూ లేవు. హూందాగా, ప్రజాస్వామ్యబద్ధంగా, ప్రజాసమస్యలే ప్రాధాన్యంగా  పోరాటాలు చేసేవారు. ఇప్పుడు వైఎస్సార్ కాంగ్రెస్, ఆ పార్టీ నేత జగన్‌రెడ్డి తీరు చూస్తుంటే.. ఆందోళన కలుగుతోందని అన్నారు.  గెలుపోటములు సర్వసాధారణమంటనే.. గెలిచినా ఓడినా నైతికతను విస్మరించడం రాజకీయ లక్షణం కాదన్నారు. బహుశా వైనాట్ 175నుంచి 11స్థానాలకి పడిపోయిన వైనంతో.. ఫ్రస్టేషన్‌లో అనైతిక రాజకీయాలకు తెగబడుతున్నట్టు కనిపిస్తోందని మంత్రి కొలుసు ఎద్దేవా చేశారు. 'సీఎం హోదాను వెలగబెట్టిన వ్యక్తి.. క్రిందిస్థాయి నాయకులకు ఆదర్శంగా ఉండాలి. స్థాయిని విస్మరించి అనైతిక రాజకీయాలకు దిగజారడం సహించరానిది. జగన్ పరామర్శ పర్యటనలు.. ఆయన ఉపన్యాసాలు.. పత్రికా ప్రకటనలు చూస్తుంటే –జగన్‌లో ఫ్రస్టేషన్ కనిపిస్తోంది తప్ప రాష్ట్ర ప్రగతిపట్ల బాధ్యత లేశమాత్రం కనిపించడం లేదని దుయ్యబట్టారు. మాటలపై నియంత్రణ కోల్పోయి వ్యక్తిగత దూషణలకు దిగడాన్ని గమనిస్తే.. జగన్‌రెడ్డిలో అభద్రతాభావం, భయం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయని కొలుసు పేర్కొన్నారు. 'నేను ముగ్గురు ముఖ్యమంత్రుల (వైఎస్ రాజశేఖర్ రెడ్డి, కె రోశయ్య, కిరణ్‌కుమార్ రెడ్డి) దగ్గర పని చేశాను. ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నాను. జూనియర్లుగావున్న నాలాంటి మంత్రులు ఎవరైనా పొరబాటున అప్రజాస్వామికంగా మాట్లాడినా.. మర్యాదపూర్వక భాషను విస్మరించినా.. మందలింపే ఉండేది. ప్రజాస్వామ్యబద్ధంగా మాట్లాడాలి. ఎమ్మెల్యేలు, మంత్రులు ఇతరులకు ఆదర్శవంతంగా ఉడాలని సూచించేవారు. అంతేగాని వ్యక్తిగత దూషణలు, దాడులు చేయమని ఏనాడూ ప్రోత్సహించలేదు. నేడు మా నాయకుడు చంద్రబాబు కక్షా రాజకీయాల జోలికి పోవద్దని, ప్రజలతో సత్సంబంధాలు కలిగి.. నియోజకవర్గ, రాష్ట్ర సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టమనే చెప్తారు, చెప్తున్నారు. రాష్ట్రాన్ని ఏవిధంగా అభివృద్ధిలోకి తీసుకువెళ్ళాలి, ప్రజలకి ఇంకా ఎలా ఉపయోగపడాలనే దానిపైనే దృష్టి పెట్టమని చెప్తున్నారు. ఇలాంటి మంచి రాజకీయ వాతావరణాన్ని జగన్ రెడ్డి కలుషితం చేస్తున్నారు' అని కొలుసు ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యార్థి జీవితంపై పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తూ.. మర్యాదలేని అనుచిత వ్యాఖ్యలకు జగన్‌రెడ్డి దిగజారారంటే.. ఆయన మానసిక స్థితి ఎలా ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలని మంత్రి కొలుసు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కక్షపూరిత రాజకీయాలకే పూనుకుంటే.. రెండు దశాబ్దాలపాటు అధికార పీఠంపైవున్న చంద్రబాబు ముందు జగన్ ప్రస్తావించిన ప్రత్యర్థులు ఇప్పుడిలా ఉండేవారా? అని మంత్రి కొలుసు నిలదీశారు. సుదీర్ఘ కాలం ముఖ్యమంత్రిగా అధికారపీఠంపైవున్న చంద్రబాబు ఏనాడూ కక్షపూరిత రాజకీయాలవైపు వెళ్లలేదని మంత్రి ప్రస్తావించారు.

2019 –2024 మధ్య జగన్ సాగించిన అరాచక పాలన, విధ్వంసం, అవినీతి, దోపిడి, అప్రజాస్వామిక పద్ధతులు అన్నీ వెంటాడి.. ఆయనను తీవ్ర భయానికి లోనుచేస్తున్నాయని మంత్రి కొలుసు పేర్కొన్నారు. వైసీపీ నేతలు అరెస్టుల బారిన పడుతున్నారంటే.. చేసిన పాపాల కారణమే తప్ప కక్షకాదనే విషయాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. అరాచకాలు, దోపిడీలు, కుంభకోణాల పాపం దగ్గర పడేసరికి.. వాటినుంచి ప్రజలను పక్కదారి పట్టించడానికి వైసీపీ నీచ రాజకీయ వ్యూహాన్ని అనుసరిస్తోందని మంత్రి కొలుసు ఆగ్రహం వ్యక్తం చేశారు.

"గంజాయికి బానిసై సమాజంలో అరాచకాలు సృష్టిస్తూ ఆడపిల్లల్ని హింసిస్తున్న వారిమీద పోలీసులు చర్యలు తీసుకుంటే జగన్ వెళ్లి పరామర్శిస్తున్నాడు.

ఎమ్మెల్యేగావున్న సోదరిపట్ల వ్యక్తిత్వ హననానికి పాల్పడిన వ్యక్తిని మందలించాల్సిపోయి.. పరామర్శల పేరిట ఇంటికెళ్లి ప్రోత్సహిస్తున్నాడు. మహిళలపట్ల జగన్‌కు ఉన్న గౌరవం ఏపాటిదో ప్రజలకు అర్థమైంది. ప్రజాస్వామ్యానికి ఆమోదయోగ్యమైన భాష మాట్లాడితే తప్పులేదు. కానీ అనైతికంగా, దిగజారుడు భాష మాట్లాడితే చట్టపరంగా చర్యలు తీసుకోక తప్పదు. పనికిమాలిన భాషను ప్రయోగిస్తున్న వైసీపీలు సమాజానికి క్షమాపణ చెప్పాలి. పరామర్శలు ఎలా ఉంటాయో ప్రజలకు తెలీంది కాదు. కానీ పరామర్శల పేరిట జగన్ ప్రవర్తిస్తున్న తీరు బల ప్రదర్శనకు, భయాన్ని కప్పిపుచ్చుకోవటానికే అని అర్థమవుతుంది. అలాంటి చర్యలను చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఉపేక్షించదు" అని మంత్రి కొలుసు తీవ్ర స్వరంతో హెచ్చరించారు.

సంక్షేమం గురించి గంటలు మాట్లాడడం వేరు. సంక్షేమం చేసి చూపించడం వేరు. నేడు కూటమి ప్రభుత్వంలో అందుతున్న సంక్షేమం కొత్త చరిత్రను రాస్తోంది. గతంలో ఏ ప్రభుత్వాలు ఇవ్వనిస్థాయి సంక్షేమాన్ని నేడు ప్రజలు అందుకుంటున్నారు. జగన్‌లో ఫ్రస్టేషన్‌కు ఇదే కారణం కావొచ్చు. ప్రజల్లో అన్ని వర్గాల్లో పాజిటివ్ వస్తే తన పరిస్థితి ఏంటన్న భయంతోనే జగన్ వ్యవహరిస్తున్నట్టు కనిపిస్తోంది. జగన్‌ది డైవర్షన్ పాలిటిక్స్.. గగ్గోలు పాలిటిక్స్. 64 లక్షలమందికి ప్రతినెలా రూ.2720 కోట్లు పింఛన్లు ఇచ్చే ప్రభుత్వం దేశంలో మరేదైనా ఉందా? ప్రస్తుత నెలతో కలిపి దగ్గర దగ్గర రూ.40 వేల కోట్లు కేవలం పింఛన్లపై ఖర్చు చేశాం. ఇది కాదా సంక్షేమం? తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ ఆర్థికసాయం అందిస్తున్నాం. దీనికి దాదాపు రూ.10 వేల కోట్లు ఖర్చు చేశాం. నాకు డబ్బులు పడలేదని ఎవరూ చెప్పే పరిస్థితి లేకుండా చేశాం. దీన్ని ఏమంటారు? 204 అన్న క్యాంటీన్లు నిర్వహిస్తున్నాం. ఇప్పటికి 4 కోట్లమందికి పైగా భోజనాలు అందించాం. అంటే జగన్ భాషలో పేదల కడుపునింపడం సంక్షేమం కాదా? 47 లక్షలమంది అన్నదాతల ఖాతాల్లో  దాదాపు రూ.3200 కోట్లు జమ చేశాం.

ఇది రైతు సంక్షేమం కాదా? ఆగస్టు 15నుంచి ఉచిత బస్సు పథకం అమలు చేస్తున్నాం. జగన్ కళ్లు మూసుకుని..  సంక్షేమం జరగడం లేదని పదేపదే గోల పెట్టి... అదే నిజమని నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడు. 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశాం. పోలీస్ రిక్రూట్‌మెంట్ చేపడుతున్నాం. పెట్టుబడుల తెచ్చి మళ్లీ పారిశ్రామిక రంగంలో ఊపుతెచ్చాం. ఇవన్నీ జగన్‌కు కనిపించడంలేదా? ఉచిత ఇసుక తెచ్చి నిర్మాణ రంగాన్ని నిలబెట్టాం. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలు పోరాటాలు చేయాలి. ప్రభుత్వాలను పశ్నించాలి. ప్రజల కోసం పనిచేయాలి. కానీ జగన్‌కు తన సొంత ఉనికి, ప్రయోజనాలు తప్ప మరేమీ పట్టకపోవడం దురదృష్టకరం. వైసీపీలాంటి దుర్మార్గ రాజకీయ పార్టీలు చరిత్రలో మనుగడ సాగించలేదు. జగన్ యాక్సిడెంటల్ చీఫ్ మినిస్టర్‌గా చరిత్రలో నిలిచిపోతారు. ఐదేళ్లు అధికారమిచ్చిన ప్రజలను నిలువునా దగా చేసిన చరిత్ర ఎన్నటికీ చెరిగిపోదు. జగన్‌లాంటి దుర్మార్గ రాజకీయులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి కొలుసు తెలిపారు.

## ఏపీ మద్యం పాలసీ..

# పక్కరాష్ట్రాల నుంచి ప్రశంసలు

- నాణ్యమైన మద్యం అందుబాటులోకి.. అక్రమ రవాణాకి చెక్
- గత ప్రభుత్వ మద్యం స్కాంలతో 30 వేల ప్రాణాలు బలయ్యాయి
- త్రిబుల్ ఎక్స్, బూమ్ బూమ్ మాదిరి కల్తీ బ్రాండ్లకు ముగింపు
- విదేశీ బ్రాండ్లు తక్కువ ధరకే లభ్యం
- లిక్కర్ స్కాం డిల్లీ స్కాం కంటే 10 రెట్లు భారీ కొలుసు వ్యాఖ్య
- విషపూరిత మద్యం తాగి యువత ఆత్మహత్యలు
- గత ప్రభుత్వానికి మద్యం కమీషన్లు, ప్రజలకు విషపానం
- పేదల ప్రాణాలతో చెలగాటం ఆగాలి.. సిట్ విచారణ కొనసాగుతుంది
- సాంకేతిక ఆధారంగా నిజాలు వెలుగులోకి

**మంగళగిరి, ఆగష్టు 3(ఎల్లో సింగం):** ఏపీ తీసుకు వచ్చిన మద్యం విధానంతో పక్కరాష్ట్రాల్లో అమ్మకాలు తగ్గాయని ఆ రాష్ట్రాల్లోని అధికారులు తెలియజేస్తున్నారని.. ఏపీలో నాణ్యమైన  మద్యం దొరకడంతో గత ప్రభుత్వంలోలా పక్క రాష్ట్రాల నుండి మన రాష్ట్రానికి దొంగచాటుగా మద్యం తీసుకు వచ్చే పరిస్థితులు పోయాయని నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి కొలుసు మాట్లాడుతూ.. మద్యపాన నిషేధం చేస్తానన్న వైసీపీ.. మద్యపాన నిషేధం చేయకపోగా మద్యం కుంభకోణంలో వేలకోట్లను కొల్లగొట్టారు. కల్తీ మద్యంతో ప్రజల ధన మాన ప్రాణాలతో ఆడుకున్నారు. కమీషన్లకోసం దేశంలో ఎక్కడా లేని బ్రాండ్లను అందుబాటులోకి తెచ్చి దండుకున్నారు. డబ్బుకోసం కోసం పేద ప్రజల ప్రణాలతో ఆడుకోవడం అత్యంత హేయమైన చర్య. వైసీపీ హయాంలో ఏదైతే బ్రాండ్ లు తీసుకు వచ్చారో..  ఆ బ్రాండ్ ల మద్యం తాగి దాదాపు 30 వేల మందికి పైగా మరణించారని సర్వేలు తెలియజేస్తున్నాయి. ఇంతకంటే దారుణమైన పని దేశంలో ఏ ప్రభుత్వం చేసి ఉండదు. ఇది అనైతికమైన చర్య.

ప్రభుత్వం సరఫరా చేసే మద్యంలో ఆల్కహాల్ తో పాటు విషపూరితమైన రసాయనాలు ఉన్నట్లు బయట పడింది. గత ప్రభుత్వంలో ఎప్పుడూ వినని బ్రాండ్స్.. త్రిబుల్ ఎక్స్, త్రిబుల్ ఆర్, బూమ్ బూమ్ లాంటి పిచ్చి బ్రాండ్లను తయారు చేసి ప్రజల ప్రాణాలతో ఆడుకున్నారు. మద్యపాన నిషేధం చేయ కపోగా.. అప్పటికి ఉన్న ధరలను పెంచి పేదలపై ఆర్థిక భారాన్ని మోపారు. అధిక ధరలకు విషపూరిత రసాయనాలు ఉన్న మద్యాన్ని అమ్మి.. రాష్ట్రంలో అందుబాటులో ఉన్నఇంటర్నేషనల్ బ్రాండ్స్ ను తరిమికొట్టారు. విషపూరిత మద్యం తాగలేక గంజాయికు బానిసై 1700మందికి పైగా యువత ఆత్మహత్యకు పాల్పడ్డారు.

జే బ్రాండ్ మద్యం తాగిన యువత ఇప్పటికీ కిడ్నీ లివర్ సమస్యలతో ఆసుపత్రుల పాలై ఉన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే ఈ పరిస్థితులను అధ్యాయనం చేసి.. పారదర్శకత, ప్రజల ఆరోగ్యం, సమాజిక బాధ్యత, నియంత్రణ విధానం లక్ష్యాల ఆధారంగా మంచి పాలసీని తీసుకు వచ్చి నాణ్యమైన మద్యాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చింది.

ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా అంతర్జాతీయ బ్రాండ్స్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. గతంలో చాలా స్కాంలు దేశంలో బయట పడ్డాయి.. వాటి అన్నింటిని తలదన్నేది ఏపీలో  బయటపడిన లిక్కర్ స్కాం. విషపూరిత రసాయానాలు కలిసిన చీఫ్ లిక్కర్ తో గత ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాలతో ఆడుకుంది.. ప్రజల ప్రాణాలను, ప్రజల ఆరోగ్యాలను పణంగా పెట్టి సంపాదించిన సొమ్ముతో టన్నుల టన్నులు బంగారం కొనడం, విదేశాల్లో మైన్స్ వ్యాపారం చేయడం, దుబాయి లాంటి ప్రాంతాల్లో సెల్ కంపెనీల ద్వారా మనీలాండరింగ్ చేయడం, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం లాంటివి నేడు సాంకేతికత ద్వారా ఈ స్కాం బయట పడుతుంది. డిల్లీలో జరిగిన స్కామ్ కంటే పదిరెట్లు ఎక్కువ స్కాం ఏపీలో జరిగింది.

ఈ స్కాం ద్వారా లూటీ చేసిన డబ్బుతో ఎన్నికల్లో గెలవాలని చూశారంటే వారు ప్రజాస్వామ్యాన్ని ఏ విధంగా కూనీ చేశారో ప్రజలందరూ గమనించాలి. దేశమంతా డిజిటల్ ట్రాన్సాక్షన్ పెంచాలని మోదీ గారు పిలునిస్తే.. గత ప్రభుత్వం మాత్రం నగదు రూపంలో మాత్రమే లావాదేవీలు చేశారు.. దేనికోసం దోచుకోవడానికి కాదా? బయట పడుతున్న నగదు డంప్ లను చూస్తుంటే.. దోపిడీ ఏవిధంగా ఉందో స్పష్టం అవుతుంది. ఎటువంటి రాజకీయ కక్షలు లేకుండా.. ఎటువంటి తప్పుజరగకుండా.. సాంకేతికతను ఉపయోగించుకొని సిట్ నిజాలను బయట పెడుతుంది. వైసీపీ నేతలు తాము చేసిన దోపిడీ నుండి ప్రజల దారి మరల్చేందుకు యత్నిస్తున్నారు. తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదు. చట్టం తన పని తాను చేసుకుపోతుంది.

# స్నేహితుల దినోత్సవంలో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



దేవేందర్, ఏలూరి రాజేష్ కుమార్ వాడపల్లి రమేష్ బాబు, సందీప్,జోగి వెంకటేశ్వర్లు, శంకర్, అన్వర్, హైమద్ ,ముత్యాల రమేష్, రాజేశ్వరరావు ,సాగర్ బాబు, గారే శ్రీనివాస్

భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 3 ఎల్లో సింగం ప్రతినిధి
పి.ఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా ఉపాధ్యాయులను సన్మానించి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపిన విద్యార్థులు2001-2002 బ్యాచ్ కి చెందిన విద్యార్థులుభద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం స్టేడియం గ్రౌండ్ ఎదురుగా పి.ఆర్ ఫంక్షన్ హాల్ నందు 2001-2002 పదవతరగతి బ్యాచ్ విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా ఏర్పాట్ చేశారు ఇట్టి కార్యక్రమములో ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు ఒక్కొకరు ఒక్కొక్క హొదా లో పోలీస్,టీచర్,బ్యాంక్ మేనేజర్, డాక్టర్,సింగరేణి జీ.యం,ఫోటో గ్రాఫర్,రియల్ ఎస్టేట్,ప్రవేట్ జాబ్స్, ఆర్.టి.సి, రాజకీయాలలో,లిరిక్ రైటర్ గా ఎవరికి నచ్చిన వృత్తి లో అందరూ సెట్ అయ్యారు,అందరూ కూడా స్నేహితుల దినోత్సవం రోజు ఇరువై మూడు సంవత్సరాల తర్వాత అందరూ కలవడం వారి వారి జ్ఞాపకాలను పంచుకుని భావోద్వేగానికి గురి అయ్యారు సంతోషం వ్యక్తపరిచారు,స్నేహం అంటే కేవలం కలిసిన వెంటనే నా క్లాస్ మెంట్ అని మాత్రమే కాకుండా ఎవరూ కూడా కష్టాల్లో ఉంటే వారి కష్టాల్లో కూడా స్నేహితులు అందరూ కూడా చేదోడు వాతోడు గా ఉంటూ ముందుకు సాగుతున్నారు ఇట్టి స్నేహం చిరకాలం ఉండాలని,మి పిల్లలకు మంచి భవిష్యత్ ఇవ్వాలని బాగా చదివించి మంచి ఉన్నత స్థాయిలో ఉండే విధంగా,అందరికీ స్పూర్తిదాయకంగా ఉండే విధంగా చేయాలని ఉపాధ్యాయులు తెలిపారు అనంతరం ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు వారి కుటుంబాలతో కలిసి భోజనాలు చేసి అనంతరం వారి వారి అభిప్రాయాలు తెలియజేశారు వెంటనే కాల్చలర్ ప్రోగ్రామ్స్ చేసి ఆనందంగా గడిపారు అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారుఇట్టి కార్యక్రమములో బ్యాంక్ మేనేజర్ జగన్,టీచర్ కత్తుల సతీష్,డాక్టర్ సతీష్,టీమ్ లీడర్ గుంపుల శ్రీనివాస్,

# కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి : ఐఎన్టీయూసీ

## కోర్ కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్




భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 3 ఎల్లో సింగం ప్రతినిధి:
కార్మికులకు అండగా ఐఎన్టియుసి : కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్...గోదావరిఖని లో సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ( ఐఎన్టియుసి ) సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐఎన్టీయూసీ యూనియన్ , రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో ప్రతి సమస్య పరిష్కారానికి యూనియన్ కృషి చేస్తుందని తెలియజేస్తూ యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. సింగరేణి ఉద్యోగులు సుదీర్ఘకాలంగా ఇబ్బంది పడుతున్న పలు అంశాల పరిష్కారానికి కోర్ కమిటీలో జనక్ ప్రసాద్ చర్చించారని ఒక ప్రకటనలో తెలిపిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్.ముఖ్యంగా సింగరేణి కార్మికులు సుదీర్ఘకాలంగా ఇబ్బంది పడుతున్న పెర్క్స్ పై ఆదాయ పన్ను రాయితీ , సొంతింటి పథకం , మారుపేర్ల మార్పు , ఉద్యోగుల ప్రమోషన్ పాలసీలు , మెడికల్ బోర్డు రెండు సంవత్సరాల కాలపరిమితి ఉన్న ప్రతి ఉద్యోగి మెడికల్ ఇన్వాల్యుడేషన్ , అండర్ గ్రౌండ్ అన్ఫిట్ ఉద్యోగులకు సూటబుల్ జాబ్ ఇప్పించుట , నూతన బొగ్గు బావుల ఏర్పాటు మరియు నూతన రిక్రూట్మెంట్ పలు అంశాలపై కోర్ కమిటీ సమావేశంలో జనక్ ప్రసాద్ చర్చించడం జరిగిందని తెలియజేశారు. కొత్తగూడెం ఏరియాలో సర్ఫేస్ జనరల్ మజ్దూర్ స్థానికంగా ఉన్న ఉద్యోగులకు ఇప్పించుట కృషి చేయాలని అదేవిధంగా ఏరియాలో పలు సమస్యల గురించి జనక్ ప్రసాద్ కు వివరించడం జరిగిందని తెలియజేశారు. కార్మిక సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ఐఎన్టీయూసీ యూనియన్ కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ తెలియజేశారు.ఈ సమావేశంలో ఐ.ఎన్.టి.యు.సి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్లు త్యాగరాజన్ , నరసింహారెడ్డి , ధర్మపురి , కాంపల్లి సమ్మయ్య , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ , కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరం , ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ జే.వెంకటేశ్వర్లు , మణుగూరు వైస్ ప్రెసిడెంట్ కృష్ణంరాజు మరియు అన్ని ఏరియాల వైస్ ప్రెసిడెంట్లు , ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ లలో నాసిరకం గుడ్ల పంపిణీ మీద వచ్చిన వార్తలు అవాస్తవం

## నందిగామ నియోజకవర్గ సీ డి పి ఓ అధికారి భార్గవి





2 వ తారీకు ఏపీ శాసనసభ న్యూస్ పేరుతో వాట్సాప్ గ్రూపుల్లో కంచికచర్ల ,వీరులపాడు మండలాల్లో అంగన్వాడీ కేంద్రాల్లో నాసిరకం గుడ్ల పంపిణీ జరుగుతుందని వార్తలు రావడంతో విచారణ చేపట్టిన అధికారిణి లక్ష్మీ భార్గవి.. నియోజకవర్గంలో గుడ్లు సరఫరా చేసే వారికి చెందిన గోడౌన్ ను మరియు గుడ్ల అట్టల బరువును పరిశీలించారు..అనంతరం ఆమె మాట్లాడుతూ గుడ్ల నాణ్యత లో కానీ సరఫరా చేసే సమయంలో కానీ ఎటువంటి లోపాలు లేవని.. సమయానికి సరఫరా చేస్తున్నారని. అలాగే లబ్ధిదారులను కూడా విచారణ చేయడం జరిగిందని వారు కూడా సంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు.. నియోజకవర్గానికి మొత్తం గుడ్లు సరఫరా చేసే గుత్తేదారుడు తో కూడా మాట్లాడడం జరిగిందని గుడ్ల సరఫరా లో రాజీ పడే ప్రసక్తి లేదని అన్నారు.కేవలం గుడ్లు కాదు బాలమృతం , చిక్కి ఇలా బాలింతలకు , గర్భిణి స్త్రీ లకు ఇచ్చే వాటిలో నాణ్యత ,సమయ పాలన పాటించే విధంగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని అన్నారు

# సింగరేణి బిసి ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ బ్రాంచ్ కార్యదర్శి సకినాల సమ్మయ్య కొత్తగూడెం ఏరియా జిఎంకు వినతిపత్రం



భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 3 (ఎల్లో సింగం ప్రతినిధి:
ఆగస్టు 6న జరగబోయే ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఏరియా కి ప్రత్యేక నిధులు కేటాయించాలి అని డిమాండ్ తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరుపొందిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారు ఆగష్టు 6, 1934న మారుమూల గ్రామాన హనుమకొండ జిల్లా, అక్కంపేటలో జన్మించారు. తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ గారు తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారు. ఆర్థికశాస్త్రంలో పీహెచ్‌డి పట్టా పొంది, ప్రిన్సిపాల్‌గా, పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ వరకు ఉన్నత పదవులు పొందిన ఆ మహనీయుని జయంతి వేడుకలను సింగరేణి యాజమాన్యం ఘనంగా నిర్వహించాలి అని వాటికి అన్ని ఏరియాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి అని బీసీ మరియు ఓబీసీ అగ్ర నాయకత్వం ఆదేశాలు మేరకు ఈ రోజు ఎస్ ఓ టు జిఎం కోటి రెడ్డి గారికి వినతిపత్రం అందజేసిన బిసి %డ% ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఈ కార్యక్రమం లో బ్రాంచ్ కార్యదర్శి సకినాల సమ్మయ్య ,సందబోయిన శ్రీనివాస్,ఎస్ నాగేశ్వరరావు,రాజలపూడి సాంబమూర్తి, గోపు కుమార్, గట్టయ్య, మెంగనీ అశోక్,కమల్, కుసానా నరేందర్,వేముల నరేష్, నాగరాజు, రాజేష్, ఓంకార్, భర్తచంద్ర, నరసింహ ,కృష్ణ, జనార్ధన్,ఈ. శ్రీనివాస్,తాతిదారులు పాల్గొన్నారు

# రుద్రపూర్ హైస్కూల్ నందు 1990 బ్యాచ్ అందరూ కలిసి ఫ్రెండ్షిప్ డే



భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 3 (ఎల్లో సింగం ప్రతినిధి :
భద్రాద్రి కొత్తగూడెం రుద్రంపూర్ పూర్వ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ రాక్ బ్యాచ్ గా పేరు అందిన అందరు కలిసి పాత జ్ఞాపకా గుర్తు చేసుకుంటూ సందడి చేశారు సందడి చేశారు ఈ సందర్భంగా ఫ్రెండ్షిప్ డే గుర్తుగా మొక్కలు నాటారు

# నేరేడు వలస కొండపై ఏనుగుల గుంపు సంచారం



సీతంపేట ఆగస్ట్ 3 (ఎల్లో సింగం)
ఆ జిల్లాలో ఏనుగుల గుంపుసంచారం తీవ్ర కలకలం రేపుతోంది. ఏపీలోని పార్వతీపురం మన్యం జిల్లాకురుపాం మండలం నేరేడువలస కొండపై ఏనుగుల గుంపుసంచరిస్తున్నట్లు ఆదివారం అటవీశాఖ అధికారులు తెలిపారు. గతకొంతకాలంగా కొమరాడ మండలంలో తిరిగిన ఈ ఏనుగులు ఇప్పుడుకురుపాం మండలానికి వచ్చాయని పేర్కొన్నారు. ఈ క్రమంలో సమీపగ్రామాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు.ఇప్పటికే పలు ప్రాంతాల్లో ఏనుగుల గుంపు పంటలను ధ్వంసంచేస్తుండటంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ ఘటనలపైఅటవీశాఖ అధికారులు స్పందించిఏనుగులనుదూరంగాతరలించాలనిప్రజలుకోరుతున్నారు.

# వెంగళరాయ సాగర్ జలాశయం నీటి విడుదల చేసిన

## మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణి





**పార్వతీపురం మన్యం జిల్లా**

మంత్రివర్యులు శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి గారు వెంగళరాయసాగరం జలాశయం నీటి విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు. వెంగళరాయ సాగరం ప్రాజెక్ట్ సువర్ణముఖి నది పైన సాలూరు మండలం లక్ష్మీపురం గ్రామ సమీపంలో నిర్మించబడింది. దీని పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 1.683 టి.యం.సి కాగా, 24,700 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తుంది.

**ఆయకట్టు వివరాలు:**

మొఖం మండలం: 14,798 ఎకరాలు
బొబ్బిలి మండలం: 6,178 ఎకరాలు
సీతానగరం మండలం: 3,724 ఎకరాలు

ప్రస్తుతం కుడి ప్రధాన కాలువ ద్వారా 306 క్యూసెక్కులు (16,150 ఎకరాలు) మరియు ఎడమ విధాన కాలువ ద్వారా 193 క్యూసెక్కులు (8,550 ఎకరాలు) నీరు అందించబడుతోంది.

ప్రస్తుతం జలాశయంలో 1.50 / 1.63 టి.యం.సి (100%) నీరు ఉంది.

మంత్రివర్యులు తెలిపారు ?? నీటిని పొదుపుగా వినియోగిస్తే ఈ ఖరీఫ్ సీజన్ పంటలకు సమృద్ధిగా సరిపోతుందని, లేకపోతే పంటల చివరి దశలో నీటి కొరత తలెత్తవచ్చని హెచ్చరించారు.

ప్రభుత్వ నిధులు - పనులు:

2024-25లో ఎస్‌డిఎఫ్ (విపత్తు ఉపశమన నిధులు) కింద రూ.126.83 లక్షలతో 24 పనులు

2025-26లో కాలువల నిర్వహణ (%ాడవీ%) కింద రూ.72.94 లక్షలతో 18 పనులు మంజూరయ్యాయి.

ప్రధాన కాలువలు, ఉపకాలువలలో పిచ్చి మొక్కలు, పూడికలు తొలగింపు పూర్తయింది.

## అగ్ని ప్రమాద బాధితులకు మంత్రి సుభాష్ రూ.30 వేలు ఆర్థిక సహాయం



**అమలాపురం ఆగస్టు 3 :**

ఇటీవల సంభవించిన అగ్నిప్రమాదంలో ఇల్లు కోల్పోయి నిలువ నీడలేక ఇబ్బంది పడుతున్న రెండు కుటుంబాలకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అండగా ఉండి ఆపన్నహస్తం అందించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం అబ్బిరెడ్డి వారి వీధి శివారులో ఇటీవల జరిగిన అగ్రి ప్రమాదంలో రెండు ఇల్లు పూర్తిగా కాలిపోయి రెండు కుటుంబాలు గూడు లేక ఇబ్బంది పడుతున్నారు. ఆదివారం అమలాపురంలో పర్యటించిన మంత్రి సుభాష్ కు స్థానిక నాయకులు ఇరు కుటుంబాలు ఎదుర్కొంటున్న దయనీయస్థితిని వివరించారు. వెంటనే స్పందించిన మంత్రి సుభాష్ తక్షణసాయంగా ఒక్కో కుటుంబానికి రూ.15 వేలు చొప్పున మొత్తం రూ. 30 వేలు చెక్కు రూపంలో ఆర్థిక సహాయం చేశారు. దీంతో బాధితులు కుంచే శాంతమ్మ, వాసంశెట్టి పెద్దిరాజులు మంత్రి సుభాష్ చేసిన సహాయం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పరంగా కూడా ఇరు కుటుంబాలను ఆదుకుంటామని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు. మంత్రి వెంట పలువురు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మంత్రి సామాజిక సేవా గుణానికి ధన్యవాదాలు తెలిపారు.

## ఎం ఇ ఓ గా బాధ్యతలు స్వీకరణ ..

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి...**



బొబ్బిలి మండల విద్యాశాఖాధికారి1 గా చిప్పాడ రమేష్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం రమేష్ కుమార్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. గత నెల పదవీమరణ సందర్భం గా ఖాళీలు అయిన స్థానాల్లో భర్తీ చేస్తూ ప్రాంతీయ ఉప సంచాలకులు ఆదేశాలు జారీచేశారు..

## మోదుగ పంచాయతీ పరిధిలోని 16 గ్రామాల నుండి 200 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరిక




**పాచిపెంట**

పాచిపెంట మండలం మోదుగ పంచాయతీ పరిధిలోని 16 గ్రామాల నుండి 200 కుటుంబాలు మరియు కేశవ పంచాయతీ నుండి 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమం మంత్రివర్యులు శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి గారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.కేసలి పంచాయతీ వైస్ సర్పంచ్ పనస లక్ష్మణరావు గారు, కొనిసి కృష్ణ, పట్లూరు చిన్నారావు, కొనిసి లక్ష్మణ, వెలుగు పొట్టయ్య, పంది అప్పారావు, పంది కృష్ణ మొదలగు ప్రముఖులు తమ అనుచరులతో కలిసి టిడిపి పార్టీలో చేరారు.టిడిపి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి పథకాల్లో అగ్రగామిగా ఉందని, ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి పథకాల్లో అగ్రగామిగా ఉందని, చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని, పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి నుండి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మంత్రివర్యులు కొత్తగా పార్టీలో చేరిన కుటుంబాలకు పసుపు కండువాలు కప్పి ఆహ్వానించారు. స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# స్నేహబంధం విలువైనది...

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి....**




సృష్టిలో స్నేహబంధం ఎంతో విలువైనదని రోటరీ జిల్లా అధ్యక్షులు జె సి రాజు అన్నారు,క్లబ్ అధ్యక్షులు వారణాసి శ్రీ హరి,కార్యదర్శి శివకాంత్ ఆధ్వర్యంలో ఆదివారం రోటరీ కార్యాలయంలో స్నేహితుల దినోత్స వాన్ని నిర్వహించారు.ఈ సం దర్భంగా ఫ్రెండ్షిప్ బాండ్స్ ను కట్టుకొని కలకాలం స్నేహితు లుగా కష్ట సుఖాల్లో పాలు పంచుకోవాలని అభిలాషించారు. కష్ట సుఖాల్లో పాలు పంచుకోవాలని అభిలాషించారు. అనంతరం మిఠాయిలను పంచిపెట్టారు.ఈ కార్యక్రమం లో ప్రవీణ్ కుమార్, ఎమ్ వేణుగోపాల్, సింద్రీ శ్రీనివాస రావు, గెంబలి శ్రీనివాసరావు. జయప్రకాష్. బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.



# కొత్త రూల్.. పావురాలకు తిండిపెడితే జైలుకే

ముంబై హైకోర్టు ఆదేశాల ప్రకారం.. పబ్లిక్, చారిత్రక ప్రదేశాల్లో పావురాలకు తిండిపెట్టడం నిషేదం. పావురాల కారణంగా ప్రజల ఆరోగ్యం పాడవుతోందని,శ్వాసకోశ సంబంధిత సమస్యలు వస్తున్నాయని హైకోర్టు పేర్కొంది. ప్రజల ఆరోగ్యం, వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకుంది. అయితే, ఈ కొత్త రూల్ గురించి ప్రజలకు తెలియకుండా పోయింది. ఈ నేపథ్యంలోనే ఓ వ్యక్తి స్కూటీపై ఎల్‌జీ రోడ్డులోని ఖాబూతరా?నా దగ్గరకు వచ్చాడు. సంచుల్లో తెచ్చిన దానాను అక్కడి పావురాలకు వేశాడు.జంతు ప్రేమికులకు నిజంగా ఇది షాకింగ్ విషయమే అని చెప్పాలి. ఇకపై పబ్లిక్‌లో పావురాలకు తిండిపెడితే జైలు శిక్ష తప్పదు. తాజాగా, ఓ వ్యక్తి పావురాలకు తిండిపెట్టి కేసులో చిక్కుకున్నాడు. అయితే, అది మన తెలుగు రాష్ట్రాల్లో అయితే కాదులెండి. మహారాష్ట్రలోని ముంబై నగరంలో. ముంబై హైకోర్టు జులై 31వ తేదీన బ్రిహన్‌ముంబై మున్సిపల్ కార్పోరేషన్(బీఎమ్‌సీ)కు కీలక ఆదేశాలు జారీ చేసింది.ముంబై హైకోర్టు జులై 31వ తేదీన బ్రిహన్‌ముంబై మున్సిపల్ కార్పోరేషన్(బీఎమ్‌సీ)కు కీలక ఆదేశాలు జారీ చేసింది. పబ్లిక్ ప్లేసుల్లో పావురాలకు తిండిపెట్టే వారిపై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. వారిపై క్రిమినల్ కేసులు పెట్టమని చెప్పింది.అనంతరం అక్కడినుంచి వెళ్లిపోయాడు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు అక్కడి సీసీటీవీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. పోలీసులు అతడిపై కేసు నమోదు చేశారు. అతడి కోసం గాలిస్తున్నారు. కొత్త రూల్ తెచ్చిన తర్వాత పావురాలకు తిండి పెట్టి.. కేసులో చిక్కుకున్న మొదటి వ్యక్తి అతడే కావటం గమనార్హం. ఆ కొత్త రూల్ గురించి తెలియక ఎంత మంది జైలు పాలవుతారో



## 18న డిగ్రీ అడ్మిషన్లకు నోటిఫికేషన్

### 27న సీట్ల కేటాయింపు, 28 నుంచి తరగతులు

### తాత్కాలిక షెడ్యూలు విడుదల



**అమరావతి,**
డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు ఉన్నత విద్యామండలి తాత్కాలిక షెడ్యూలు రూపొందించింది. ఈ నెల 18న నోటిఫికేషన్ జారీచేయాలని భావిస్తోంది. ఈలోగా ఈనెల 4 వరకు కాలేజీలు కోర్సులను సింగిల్ మేజర్‌లోకి మార్చుకునేందుకు గడువు పొడిగించింది. 7న సింగిల్ మేజర్‌పై నిబంధనలు జారీ చేయనుంది. 9 నుంచి 16 వరకు కాలేజీలకు యూనివర్సిటీలు అఫిలియేషన్లు మంజూరుచేస్తాయి. 18 నంచి 20వరకు విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. 21 నుంచి 24 వరకు వెబ్ ఆప్షన్ల ఎంపికకు గడువు ఇస్తారు. 27న సీట్లు కేటాయించి, 28 నుంచే తరగతుల ప్రారంభించేందుకు అనుమతిస్తారు. కాగా, ఈ ఏడాది నుంచి ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లోనూ దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించారు. విద్యార్థులు నేరుగా కాలేజీలకు వెళ్లి దరఖాస్తు సమర్పిస్తారు. అయితే దానిని కూడా ఆన్‌లైన్ చేస్తారు. ఒకవేళ విద్యార్థి ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ రెండిటిలోనూ దరఖాస్తు చేసుకుంటే ఆఫ్‌లైన్ దరఖాస్తుకు తొలి ప్రాధాన్యత ఇస్తారు. ఆఫ్‌లైన్‌లో కోరుకున్న కాలేజీలో సీటు రాకపోతే ఆన్‌లైన్ ఎంపికలు తర్వాతి ప్రాధాన్యతలో ఉంటాయి.

## తేట తెలుగు శతకం పుస్తకావిష్కరణ....



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి...**
పార్వతీపురం మన్యం జిల్లా సీతానగరం మండలం గాదెల వలస ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు చింతా రమణ రచించిన తేట తెలుగు శతకం పుస్తకాన్ని బొబ్బిలి కోటలో ఆదివారం ఎమ్మెల్యే బేబినాయన, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర గ్రంధాలయ శాఖ డైరెక్టర్ రౌతు రామమూర్తి నాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

ఎమ్మెల్యే బేబినాయన, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర గ్రంధాలయ శాఖ డైరెక్టర్ రౌతు రామమూర్తి నాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

## పీఏసీఎస్ ప్రమాణస్వీకారంలో ప్రభుత్వ చీఫ్ విప్ జివి

**వినుకొండ**
వినుకొండ నియోజకవర్గంలోని శావల్యాపురంమండలం కారుమంచి గ్రామంలోగలప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) నూతన ఛైర్పర్సన్ మరియు పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకార మహోత్సవం ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జివి ఆంజనేయులు గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన ఛైర్పర్సన్ మరియు డైరెక్టర్లతో ఆయన ప్రమాణస్వీకారం చేయించారు.జివి గారు మాట్లాడుతూ, పీఏసీఎస్లు రైతులకు అందించే సేవలను మెరుగు



పరచడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన పాలకవర్గానికి ఆయన అభినందనలు తెలిపారు. నూతన పాలకవర్గానికి ఆయన అభినందనలు తెలిపారు. ఎపల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ గారు డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జున రావు గారు నాయుకులు, అధికారులు,రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు రుద్రంపూర్ గౌతమ్ పూర్ గ్రామ పంచాయతీలలో గ్రామీణ వికాసం

**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 3 ఎల్లో సింగం ప్రతినిధి:**
బీజేపీతోనే సాధ్యం అనే కరపత్రలతో మరియు గ్రామ సౌభాగ్యం బిజెపితోనే సాధ్యం అనే గోడ స్టిక్కర్లతో రెండు గ్రామ పంచాయతీలోని ఇంటింటికి వెళుతూ మోడీ గారి అభివృద్ధి పథకాలపై ప్రజలకు తెలియజేస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది,

**తెలంగాణలో మార్పు రాలే బతుకులు మారలే**

గత అసెంబ్లీ ఎన్నికల్లో మార్పు పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ దారుణంగా మోసం చేసింది తెలంగాణలో బీఆర్ఎస్ అరాచక పాలనకు కొనసాగింపుగా కాంగ్రెస్ పాలన ఉంది నెరవేర్చని హామీలు అవినీతి విధానాలు అసమర్థ పాలన అస్తవ్యస్త ఆర్థిక విధానాలు మరియు పేదలు అనగారిన వర్గాల పట్ల నిర్లక్ష్యం తెలంగాణలో కొనసాగుతున్నాయి అంటూ ప్రజలకు తెలియజేస్తూ ప్రచారం నిర్వహించడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమంలో కొత్తగూడెం అసెంబ్లీ కన్వీనర్ నరేంద్రబాబు, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొనగంటి రాజు, మండల ప్రధాన కార్యదర్శి రతన్



లాల్ పాసి, బడే రమేష్, సోప్పరి క్రాంతి, సత్యనారాయణ, జెల్లస్వప్న, మాచర్ల మహేష్, తాతపూడి అనిల్, కోళ్ల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సైనికుల సంక్షేమ సంఘం సమావేశం

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి....**
బొబ్బిలి మాజీ సైనిక సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు మరడ రామినాయుడు ఆధ్వర్యంలో అధ్యక్షులు రేవళ్ళ కిరణకుమార్ పర్యవేక్షణలో ఆదివారం అత్యవసర సమావేశం బొబ్బిలి పాత కోటలో గల సైనిక సంఘం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ రాబోయే ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు బొబ్బిలిలో మాజీ సైనికులచే ఘనంగా



నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమాని కి ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పాల్గొని విజయవంతం చేయా లని కోరారు.ఈ కార్యక్రమం ని ర్వహణకు కావలిసిన విధి విధానాలను వివరించారు. అనంతరం మాజీ సైనికుల సమస్యలపై చర్చించి వీటిపై జిల్లా సైనిక అధికారి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎస్ ఆర్ సమస్యలపై చర్చించి వీటిపై జిల్లా సైనిక అధికారి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎస్ ఆంమోహన్ రావు, కోశాధికారి విఎన్ శర్మ ,మాజీ సైనికులు పాల్గొన్నారు.

# అభివృద్ధే లక్ష్యం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

**-ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**-రూ. 20 లక్షలతో 9వ డివిజన్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



రాజమహేంద్రవరం

, నగారాభివృద్దే లక్ష్యంగా%ొ% ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తాము, తమ కూటమి ప్రభుత్వం పని చేస్తున్నామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక జేఎన్ రోడ్డు వాకర్స్ రోడ్డులోని 4వ వీధిలో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం కోసం రూ. 20 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కూటమి ప్రభుత్వం అభివృద్ధికి పర్యాయ పదంగా నిలుస్తుందని, ప్రస్తుతం నగరంలో ఎక్కడ చూసినా జరుగుతున్న అభివృద్ధి పనులే అందుకు నిదర్శనం అని అన్నారు. నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని, త్వరలోనే సుందరమైన నగరాన్ని ప్రజలు చూస్తారని అన్నారు. నగరంలో ఏ ప్రాంతంలో చూసినా ప్రస్తుతం అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ప్రజల ఆలోచనలకు తగ్గట్టు వారికి ఏ అభివృద్ధి కావాలో ఆ పనులు మాత్రమే చేయడం జరుగుతోందన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక నగరంలో సుమారు రూ. 250 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. నగరాభివృద్ధే ధ్యేయంగా తాము పని చేస్తున్నామన్నారు. రాజమండ్రి సిటీలో అవసరమైన చోట అభివృద్ధి పనులు చేపడుతున్నామని, రోడ్లు కాలువలు నిర్మిస్తున్నామని చెప్పారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జెఎన్ రోడ్డు వంటి ప్రధాన మార్గాల్లోనే అవసరం లేక పోయినా డివైడర్లు, ఫుట్ పాత్ లు నిర్మించారని మిగిలిన ప్రాంతాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన పదకొండు నెలల్లో తాము మార్పు చేసి చూపించామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. రాజమండ్రి నగర ప్రజల 15 ఏళ్ళ కల సాకారం చేసేందుకు గోదావరి గట్టున రివర్ ఫ్రంట్ పనులు జరుగుతున్నాయన్నారు. నగరంలోని 35 పార్కులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. అలాగే ఆరోగ్యకరమైన రాజమహేంద్రవరం కోసం తాము కృషి చేస్తున్నామన్నారు. ఏది ఏమైనా గ్రీన్ రాజమండ్రి %-% ఆరోగ్య రాజమండ్రిని ప్రజలు త్వరలోనే చూస్తారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, పార్కుల అభివృద్ధి పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాజమండ్రి చరిత్ర భవిష్యత్తులో నిలిచిపోయేలా కూటమి అభివృద్ధి పనులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 32వ, 33వ మరియు 34వ డివిజన్ల ల లో సుపరిపాలనలో తొలి అడుగు"



విజయనగరం ఎల్లో సింగం న్యూస్

'సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా ఈరోజు 32వ, 33వ మరియు 34వ డివిజన్లకు సంబంధించి గౌరవ శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు 33 వ డివిజన్ లో శ్రీరామ్ కోలనీ ఫస్ట్ లైన్ లో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అనంతరం శ్రీనివాస కాలేజ్ జంక్షన్ వద్ద సమావేశం నిర్వహించడం జరిగింది. తదుపరి విజయనగరం మండలం మలిచెర్ల మరియు సుంకరిపేట గ్రామాలలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి అనంతరం మలిచెర్ల గ్రామంలో సమావేశం నిర్వహించడం జరిగింది.

## పురపాలక చైర్మన్ శరత్ కు స్నేహితులు సత్కారం....



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి...,.

స్నేహితుల దినోత్సవం సందర్భంగా సంస్థానం ఉన్నత పాఠశాల 10వ తరగతి 1989-90 పూర్వ విద్యార్థులు వారి ఆప్తమిత్రుడు అయినటువంటి రాంబార్కి శరత్ బాబు బొబ్బిలి పురపాలక చైర్మన్ పదవి చేపట్టిన శుభ సందర్భంగా మిత్రులందరూ రాంబార్కి శరత్ బాబు ను ఆదివారం సత్కరించారు. శరత్ బాబు తో ఉన్న అనుభవాలను గుర్తు చేసుకుని స్నేహితుల దినోత్స వం నాడు సుమారు 150 మంది మిత్రులు కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు..

# స్వచ్ఛ విజయవాడ సాధించుకుందాం

**-పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి**

**-ప్లాస్టిక్ ఉత్పత్తుల వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించుకుందాం**

**-భావితరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందిద్దాం**

**-ఔత్సాహిక కళాకారులతో సాంప్రదాయ నృత్య ప్రదర్శన పోటీలు**




విజయవాడ, ఎల్లో సింగం న్యూస్

పర్యావరణ పరిరక్షణకై జిల్లా యంత్రాంగం, నగరపాలక సంస్థ వివిధ రూపాల్లో ప్రజలను చైతన్యవంతం చేసేందుకు కార్యక్రమాలు నిరంతరాయంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు.స్వచ్ఛ విజయవాడ సాధనలో భాగంగా జిల్లా యంత్రాంగం, నగరపాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో హరిత బెరం పార్కులో సంప్రదాయ నృత్య పోటీలను జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలోని ఔత్సాహిక నృత్య కళాకారులు తమ తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించేందుకు ఇటువంటి వేదికలు దోహదపడతాయన్నారు. విజయవాడ నగరం ప్రతిభావంతులైన కళాకారులకు కేంద్రంగా ఉందన్నారు. సాంస్కృతిక, సాహిత్య, సామాజిక సేవ%ొ% ఏ రంగాన్ని తీసుకున్నా ప్రపంచ స్థాయిలో ఎంతోమంది నగరం నుంచి వారి ప్రస్థానం ప్రారంభించారని గుర్తు చేశారు. పర్యావరణ పరిరక్షణపై తరచుగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజలలో అవగాహన పెరుగుతుందన్నారు. ఇప్పటికే నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం కొనసాగుతోందన్నారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగం వల్ల పర్యావరణానికి హాని జరగడమే కాకుండా నగర ప్రజలు ఆరోగ్య సమస్యలు కూడా ఎదుర్కొంటారన్నారు. బాలబాలికల్లో పర్యావరణం పై అవగాహన పెంపొందించేందుకు మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర మాట్లాడుతూ ప్లాస్టిక్ ఉత్పత్తుల నిరోధంపై ప్రజలలో చైతన్యం పెంచేందుకు వివిధ కళారూపాలతో ప్రచార కార్యక్రమాలు నిర్వహించడంలో భాగంగా వరుసగా ఐదు ఆదివారాలు ఈ నృత్య పోటీలు జరుగుతాయన్నారు. ఈ పోటీలలో వయస్సుల వారీగా కళాకారులు తమ ప్రదర్శనలు ఇస్తున్నారన్నారు. ఇటువంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశం స్వచ్ఛ విజయవాడ సాధన కోసమేనన్నారు. ఐదవ ఆదివారం విజేతలకు బహుమతి ప్రదానం ఉంటుందన్నారు. జాయింట్ కలెక్టర్ యస్. ఇలక్కియ, మేరీటైం బోర్డు సీఈవో ప్రవీణ్ ఆదిత్య

## 23 కిలోల గంజాయితో ముగ్గురి అరెస్టు

టెక్కలి, ఎల్లో సింగం న్యూస్

ఒడిశా కు చెందిన ఇద్దరు మ హిళలు, మరో వ్యక్తి టెక్కలి రైల్వేస్టేషన్ నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ కు వచ్చే ప్రాంతంలో 23 కిలోల గంజాయితో శనివారం పోలీసులకు శనివారం పట్టుబడ్డారు. ఒడిశా రాష్ట్రం రాయగడ జిల్లా పద్మాపూర్, తెంబగూడ, మిల్కాపం గ్రామాలకు చెందిన రచనాలిమా, ఆకాష్ హెంటా, పారాకుమారి బర్దన్ ముగ్గుర్ని అరెస్టు చేశారు. అలాగే గుణుపూర్ నుంచి గంజాయి ప్యాకెట్లను విశాఖ, హైదరాబాద్ ప్రాంతాలకు రైళ్లలో, బస్సుల్లో వీరు తరలిస్తుంటారని సీఐ విజయ్‌కుమార్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఒడిశాలోని సుందరగూడకు చెందిన బిడగ రమేష్, మహారాష్ట్ర అకోలా జిల్లా హరిహరపేటకు చెందిన గోకుల్ చంద్రాకర్‌ను ఇంకా అరెస్టు చేయాల్సి ఉందని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# జాతీయ బిసి సంక్షేమ సంఘము జాతీయ స్థాయి హక్కుల సాధన కోసం యలగాల నూకానమ్మ

విజయవాడ,ఎల్లో సింగం



ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బిసి సంక్షేమ సంఘము జాతీయ స్థాయి హక్కుల సాధన కోసం ఈ నెల18 మరియు19 తేది లల్లో ఢిల్లీలో ఏర్పాటు చేసిన మహాధర్నా సెమినార్ రెండు రోజుల కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ కేంద్ర మంత్రులు, రాజ్యసభ సభ్యులు, తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ చైర్ పర్సన్, పార్లమెంట్ సభ్యులు గౌరవనీయులు శ్రీ లావు శ్రీకృష్ణ దేవరాయలు గారిని కలసి ఆహ్వానించడం జరిగింది, లావు శ్రీకృష్ణ దేవరాయలు గారు, తప్పకుండా రెండు రోజులు మద్దతు తెలియజేస్తాము అని హామీ ఇచ్చినారు,ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంక్షేమ సంఘము ఆంధ్ర ప్రదేశ్ ఇంచార్జి యలగాల నూకానమ్మ గారు, ప్రధాన కార్యదర్శి కన్నేశెట్టి లక్ష్మణరావు గారు, యువ నాయకుడు పులేటి నాని గారు, మరియు గుంటూరు జిల్లా ముఖ్య బిసి నాయకులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో క్రీడా ఉత్సవాలు నిర్వహించాలి

సీతంపేట ఆగస్ట్ 3 (ఎల్లో సింగం)

గిరిజన ఆశ్రమ పాఠశాలలో క్రీడా ఉత్సవాలునిర్వహించాలనిఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులుఎన్.జాకబ్ దయానందం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగాగిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం గిరిజన సంక్షేమపాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ప్రతి ఏటారాష్ట్రంలో ఏదో ఒకచోట క్రీడ, సాంస్కతి పోటీలు క్రమం తప్పకుండా జరిగేవిఅని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం గిరిజన సంక్షేమపాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ప్రతి ఏటారాష్ట్రంలో ఏదో ఒకచోట క్రీడ, సాంస్కతి పోటీలు క్రమం తప్పకుండా జరిగేవిఅని అన్నారు. రాష్ట్ర గిరిజన క్రీడాకారులు విద్యార్థులను ప్రోత్సహించి ఈఏడాదీ క్రీడా సాంస్కృతిక పోటీలు క్లస్టర్ స్థాయి ఐటిడిఏ రాష్ట్రాల్లో క్రీడలునిర్వహించి గిరిజన విద్యార్థులను రాష్ట్ర గిరిజన క్రీడాకారులు విద్యార్థులను ప్రోత్సహించి ఈఏడాదీ క్రీడా సాంస్కృతిక పోటీలు క్లస్టర్ స్థాయి ఐటిడిఏ రాష్ట్రాల్లో క్రీడలునిర్వహించి గిరిజన విద్యార్థులను క్రీడల్లోప్రోత్సహించాలని కోరుతున్నారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగిపోతున్న కూటమి పాలన

## సుపరి పాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో మంత్రి సుభాష్



రామచంద్రపురం,ఆగస్టు 3

:ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వపాలన ముందుకు సాగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆదివారం రామచంద్రపురం రూరల్ తాటిపల్లి గ్రామంలో ఇంటింటా పర్యటించి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు వెళుతుందని, రాష్ట్రంలో అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కూడా రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా ఇంత పెద్ద మొత్తంలో ఇన్ని లక్షల మందికి సంక్షేమ పథకాలను అందించిన ఘనత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి సారధ్యంలో కూటమి ప్రభుత్వానిదని పేర్కొన్నారు. తల్లికి వందనం, పింఛన్ల పెంపు, డీఎస్సీ నియామకాలు, ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంతో పాటు, అన్నదాత సుఖీభవ పథకాలు విజయవంతంగా అమలు చేశామన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రవేశం కల్పించి సూపర్ సిక్స్ హామీలన్నీ పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి ఊసే లేదని, అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని విమర్శించారు. భవిష్యత్తులో కూడా రెట్టింపు స్థాయిలో సంక్షేమాన్ని అందిస్తూ ప్రజా రంజక పాలన అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ తో పాటు నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు, గ్రామ అధ్యక్ష కార్యదర్శులు, బూత్, క్లస్టర్ ఇన్చార్జిలు, డిసిలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కృషి, పట్టుదల, ఉంటే ఏదైనా సాధించవచ్చు

## కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన వారికి అభినందనలు తెలిపిన మంత్రి సవిత



పెనుకొండ :ఎల్లో సింగం న్యూస్

కృషి, పట్టుదల, మరియు ఆత్మవిశ్వాసం ద్వారా ఏ విజయాన్ని అయ్యిన సాధించవచ్చని మంత్రి సవితమ్మ అన్నారు .ఇటీవల విడుదలైన కానిస్టేబుల్ ఫలితాల్లో పెనుకొండ నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 25 మందికి పైగా సివిల్, ఏపీఎస్పీ కానిస్టేబుల్ ఉద్యోగాలు పొందారు. వారిని పెనుకొండ లోని క్యాంపు కార్యాలయంలో సవితమ్మ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ లక్ష్యాన్ని నిర్దేశించుకొని, నిరంతరంగా శ్రమించి విజయాన్ని సాధించడం గొప్ప అభినందనీయమని మీ తల్లిదండ్రులకు కలలు నెరవేర్చడం చాలా సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు ఉద్యోగాలు పొందిన కానిస్టేబుల్ తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఢిల్లీ ఇండియా గేట్ వద్ద నేషనల్ వార్ మెమోరియల్ ను సందర్శించిన గోవా రాష్ట్ర గవర్నర్ అశోక్ గజపతి రాజు .



న్యూఢిల్లీ ఎల్లో సింగం న్యూస్

ఢిల్లీ ఇండియా గేట్ వద్ద నేషనల్ వార్ మెమోరియల్ ను సందర్శించిన గోవా రాష్ట్ర గవర్నర్ శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజుదేశం కోసం ప్రాణాలర్పించిన సైనికులకు నివాళులు అర్పించారు.రేపు రాష్ట్రపతి, ప్రధాని సహా పలువురు కేంద్రమంత్రులను కలవనున్న శ్రీ పూసపాటి అశోక్ గజపతిరాజు

# ఏపీలో మూడు రోజులు వర్షాలు

అమరావతిఎల్లో సింగం న్యూస్

ఏపీలో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురియనున్నాయి. ఉత్తర తమిళనాడుకు నైరుతి దిశగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు.దీని ప్రభావంతో పల్నాడుతో పాటు రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ మోస్తారు నుంచి భారీ వర్షాలులి కురిసే అవకాశం ఉందన్నారు. వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రానున్న మూడు రోజులు వాతావరణం క్రింది విధంగా ఉండనున్నట్లు ఎండీ ప్రఖర్ జైన్ వివరించారు.. అనంతపురం, శ్రీసత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారుపార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు,ఏలూరు, గుంటూరు, బాపట్ల, కర్నూలు, నంద్యాల, కడప, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు, మిగతా జిల్లాల్లో జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.మంగళవారం....బీపల్నాడు, ప్రకాశం,కర్నూలు, నంద్యాల,అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారుే.బుధవారం....బీపల్నాడు,అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారం%శ్రీ%బీ శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

## కూటమి ప్రభుత్వ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు

### చంద్రబాబుకి, మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి అభినందనలు



రంపచోడవరం ఆగస్టు 3

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మాజీ సీనియర్ శాసనసభ్యులుసీతంశెట్టి వెంకటేశ్వర రావు చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలుపుతూ సంవత్సరం కాలంలో సూపర్ సిక్స్ పథకాలు ప్రతి ఒక్కటి అమలు చేస్తున్నారని ఆగస్టు 2, తేదీన కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ యోజన కింద 2000వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వ అన్నదాత సుఖీభవ పథకం కింద 5000రూపాయలు మొత్తం కలిపి మొదటి విడతలో 7వేల రూపాయలు మొదటి విడతలో జమ చేస్తున్నారని, రాష్ట్రంలోని సుమారు 46.50 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని అలాగే ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు జిల్లాలో ఎక్కడికైనా ఉచిత బస్సు ప్రయాణం అమలు జరుగుతుందని అలాగే నాలుగు వేల రూపాయలు పెన్షన్ మొదలుకొని తల్లికి వందనం మరియు సంవత్సరానికి మూడు వంటగ్యాస్ సిలిండర్లను ఇప్పటికే అమలు చేయడం జరిగిందని ప్రభుత్వ ఉద్యోగాలు డీఎస్సీ మొదలుకొని ప్రైవేటు సెక్టార్లలో ఐటీ రంగాల ద్వారా నిరుద్యోగులకు భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్క కుటుంబానికి లబ్ధి చేకూరుతుందని రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తూ ముఖ్యమంత్రి కి ప్రతి కుటుంబం రుణపడి ఉంటారని అలాగే నాలుగు వేల రూపాయలు పెన్షన్ మొదలుకొని తల్లికి వందనం మరియు సంవత్సరానికి మూడు వంటగ్యాస్ సిలిండర్లను ఇప్పటికే అమలు చేయడం జరిగిందని ప్రభుత్వ ఉద్యోగాలు డీఎస్సీ మొదలుకొని ప్రైవేటు సెక్టార్లలో ఐటీ రంగాల ద్వారా నిరుద్యోగులకు భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్క కుటుంబానికి లబ్ధి చేకూరుతుందని రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తూ ముఖ్యమంత్రి కి ప్రతి కుటుంబం రుణపడి ఉంటారని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి ఒక ప్రకటనలో తెలియజేశారు.

# రక్త దానం చేసి ప్రాణ దాతగా మారుదాం

హిందూపురం :ఎల్లో సింగం న్యూస్

శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ సేవా స్ఫూర్తి ని కొనసాగిస్తూ హిందూపురం జిల్లా ప్రభుత్వం ఆసుపత్రి లో రక్తదానం చేద్దాం చేసి సాటి మనిషి కి సహాయ పాడటానికి రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రక్తాదాన శిబిరం లో యువత పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి బ్రతకడానికి ప్రాణవాయువు ఆక్సిజన్ ఎంత అవసరమో రక్తం కూడా అంతే అవసరమని, రక్తం శరీరంలోని ప్రతి కణంతో అనుక్షణం అనుసంధానమై ఉండే కీలక ద్రవమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మున్సిపల్ చైర్ పర్సన్ డి,ఈ రమేష్ , హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, క్లస్టర్ ఇంచార్జ్ ఎమ్, డి,ఎస్,ఇందాద్, ఏడవ వార్డ్ మహబూబ్ బాషా అక్బర్, ఎమ్, డి,ఎస్ అమన్,బండ్లపల్లి హసీబ్, సాదిక్, జాఫర్ , రెహ్మాన్,



జబీ,వసీం, అఖిబ్, ఫైజాన్, హర్షద్, షఫీ, అబ్దుల్లా, నౌషాద్, జియా, ఆసిఫ్, సుహేబ్,నూరు మొహమ్మద్, యాసీన్ ,షామీర్, తదితరులు పాల్గొన్నారు

# చంద్రబాబు గట్టిగా దృష్టిపెడితే వైసీపీ అడ్రస్సే ఉండదు : ప్రత్తిపాటి

**- ఇంతకుముందున్న చంద్రబాబు కాదని వైసీపీ వారు గ్రహించాలి : ప్రత్తిపాటి.**

**- ప్రజల్ని ఇబ్బంది పెడతాం...రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటామంటే చూస్తూ ఊరుకోవాలా :ప్రత్తిపాటి**

**- జగన్ హయాంలో రాష్ట్రంలో పరిశ్రమ లు లేవు..యువతకు ఉద్యోగాలు లేవు ప్రత్తిపాటి**

**- వైసీపీ అభిమానులు కూడా తమ బిడ్డల భవిష్యత్ కోసం చంద్రబాబు నాయక త్వాన్ని బలపరచాలి : ప్రత్తిపాటి**

**- గణపవరం, కొమరవెల్లిపాడు సొసైటీ చైర్మన్ల ప్రమాణస్వీకారంలో ప్రత్తిపాటి.**




గత పాలకులు చేతగాని నిర్ణయాలతో గ్రామాలను అభివృద్ధికి దూరంచేశారని, అలాంటి వారిని ఊళ్లలోకి రాకుండా ప్రజలు తరిమికొట్టాలని, సిగ్గులేకుండా ఇంకా ప్రజల ముందుకు వచ్చి తామేదో చేసినట్టు బూటకపు మాటలు మాట్లాడుతున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తంచేశారు. చిలకలూరిపేట మండలం గణపవరం, కొమరవల్లిపాడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంస్థ సొసైటీల నూతన చైర్మన్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రత్తిపాటి మాట్లాడారు. గణపవరం సొసైటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన పెంట్యాల శేషయ్యను, కొమరవల్లిపాడు సొసైటీ చైర్మన్ కోడె హనుమంతురావులను ప్రత్యేకంగా అభినందించి ప్రత్తిపాటి సన్మానించారు. అనంతరం బహిరంగ సభలో గ్రామస్తులు.. సొసైటీ కార్యవర్గ సభ్యులు, రైతుల్ని ఉద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడారు.

**వైసీపీనేతలు బ్యాంకుల్ని కూడా మోసగించి ప్రజలసొమ్ము కాజేశారు**

గత ఐదేళ్లు వైసీపీ నేతలు ప్రజలకు ఉపయోగపడే బ్యాంకుల్ని కూడా మోసగించి, ప్రజల సొమ్ము కాజేశారని ప్రత్తిపాటి చెప్పారు. జగన్ చేసిన తప్పులు, మోసాలు.. ఆయన పార్టీ నేతల దుర్మార్గాల వల్ల జరిగిన నష్టం ప్రజలు తెలుసుకోవాలన్నారు.

ప్రైవేట్ బ్యాంకులు బయట సంస్థలని... కోఆపరేటివ్ బ్యాంకులు సొంతింటి లాంటివని .. అలాంటి సహకార సొసైటీల సేవల్ని రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. కొమరవల్లిపాడు సొసైటీలో 29వేలకు పైగా సభ్యులున్నారని, 7కోట్లకు పైగా పంటరుణాలు మంజూరుచేశారని, ర.12కోట్లవరకు దీర్ఘకాలిక రుణాలు ఇచ్చారని ప్రత్తిపాటి చెప్పారు. నూతన బ్యాంక్ భవనం నిర్మించేవరకు, ప్రస్తుతం ఉన్న అద్దెభవనాన్నే సొసైటీ కార్యవర్గం వినియోగించుకోవాలని ప్రత్తిపాటి సూచించారు.

**ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రి గతంలో ఉన్న చంద్రబాబుకాదని, వైసీపీ నేతలు గ్రహించాలి**

జగన్ అరాచకాలను, కుట్ర రాజకీయాలను సహించే స్థితిలో కూటమిప్రభుత్వం లేదన్న ప్రత్తిపాటి. చంద్రబాబు వైసీపీదుర్మార్గాలను ఉపేక్షించరని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. వైసీపీ నేతలు, ఆ పార్టీ సానుభూతిపరులు ఇప్పటికీ ప్రభుత్వంపై విమర్శలు చేయడం వారి మందబుద్ధికి నిదర్శనమన్నారు. చంద్రబాబు గతంలో ఉన్న నాయకుడు కాదని, వైసీపీ వారిని ఎక్కడపెట్టాలో ఆయనకు బాగా తెలుసునని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. 2024లో నూతన చంద్రబాబునాయుడు పరిపాలన చేస్తున్నారని, ఆయన తలుచుకుంటే వైసీపీ అడ్రస్సే గల్లంతు అవుతుందన్నారు. సూపర్ 6 పథకాలు అమలైతేనే వైసీపీ కనుమరుగు అవుతుందన్నారు.

**తమ బిడ్డల భవిష్యత్ కోసం వైసీపీ సానుభూతిపరులు చంద్రబాబు నాయకత్వాన్నే బలపరచాలి**

వైసీపీ నేతలు తమ స్వార్థం కోసం.. అధికారం కోసం కొన్ని గ్రామాల్ని గతంలో నిబంధనలకు విరుద్ధంగా మున్సిపాలిటీలో విలీనం చేశారని, దాంతో ఆయా గ్రామాలు తీవ్రంగా నష్టపోయాయని ప్రత్తిపాటి చెప్పారు. అటు మున్సిపల్ నిధులు లేక, ఇటు పంచాయతీ నిధులు రాక సమస్యలు పరిష్కారం కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రజల బాగోగులు, వారి సమస్యలు పట్టించుకోని వారిని ప్రజలు ఇంకా ఆదరించడం సిగ్గుచేటన్నారు. కూటమిప్రభుత్వం వచ్చాక మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాల్ని తిరిగి పంచాయతీలుగా కొనసాగేలా చర్యలు తీసుకుందన్నారు. గణపవరంలో ప్రతినెలా కోటిరూపాయలు వరకు పింఛన్లే అందిస్తున్నామన్నారు. అన్నదాతా సుఖీభవ, తల్లికి వందనం సాయం ఎంతోమందికి అందిందన్నారు. ప్రభుత్వ పథకాలు అనుభవించేవారంతా పార్టీలకు అతీతంగా మంచిచేసేవారికి మద్దతు ఇవ్వాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. పనిచేసే నాయకుడిని మోసంచేస్తే రాష్ట్రానికి, మీ బిడ్డల భవిష్యత్ కే నష్టమనే వాస్తవాన్ని ప్రజలు గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు. జగన్ అధికారంలో ఉన్నంతకాలం రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు లేక తలవంచుకొని బతికారని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాకే నిరుద్యోగ యువతకు తమ భవిష్యత్ పై నమ్మకం ఏర్పడిందన్నారు. వైసీపీ సానుభూతిపరులు కూడా తమ బిడ్డల భవిష్యత్ కోసం చంద్రబాబు నాయకత్వాన్ని బలపరచాలని ప్రత్తిపాటి హితవుపలికారు.

**ఎంపీ కృష్ణదేవరాయలు, ఐఏఎస్ కృష్ణతేజ సహకారం మరువలేనిది..**

నరసరావుపేట ఎంపీ కృష్ణదేవరాయలు మంచి ఆలోచనలున్న గొప్ప నాయకుడన్న ప్రత్తిపాటి, అలాంటి నాయకుడు మనకు ఎంపీగా ఉండటం నిజంగా ప్రజలకు మంచిదన్నారు. దురాలోచన కలిగిన నాయకులు దోచుకుందామనుకునేవారితో ఎంత నష్టపోయామో ఇప్పటికైనా ప్రజలు ఆలోచించకుంటే ఎలాగని ప్రత్తిపాటి ప్రశ్నించారు. ఐఏఎస్ కృష్ణతేజ నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు సహాయసహకారాలు అందిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ ఇప్పటికైనా ప్రజలు ఆలోచించకుంటే ఎలాగని ప్రత్తిపాటి ప్రశ్నించారు. ఐఏఎస్ కృష్ణతేజ నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు సహాయసహకారాలు అందిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, బీజేపీ నాయకులు జయరామి రెడ్డి, నాదెండ్ల మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, రూరల్ మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, గంగా శ్రీనివాసరావు, రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల రమణ, సొసైటీ చైర్మన్లు నల్లమోతు హరిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు వీర రెడ్డి , అంబటి సాంబాబు, మద్దుమలా రవి, కెల్లంపల్లి ఆచయ్య, వలేటి హిమవంతరావు, జాన్ పాల్, గాలి బుచ్చయ్య , లీలా కృష్ణ, డైరెక్టర్ పూర్ణే హనుమంతరావు, యమర్తి ధర్మారావు, కోడె మణి, బొప్పుడి చంద్ర, గంజి శ్రీనివాసరావు, గొట్టిపాటి బాబు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కార సాధనకు కృషి

**-ఆర్టీసీ కార్మికులకు ఏపీ ఎన్జీజీఓ నిరంతర సహకారం**

**-ఆర్టీసీ కార్మికుల డిమాండ్ల పరిష్కారం కోసం అడుగులు కలుపుతాం.**

**-ఎన్ ఏమ్ యు రాష్ట్ర కార్యాలయ నిర్మాణానికి సంపూర్ణ సహకారం**

**-ఏపీ ఎన్జీజీఓ నేతలు ఎ .విద్యాసాగర్, డి.వి. రమణ**




విజయవాడ ,

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం తో పాటు ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏపీ ఎన్జీజీఓ సంఘం కృషి చేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ అన్నారు. తాడేపల్లి లోని ఆర్టీసీ ఎన్.ఎం.యు.ఏ. రాష్ట్ర కార్యాలయంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు పివి రమణారెడ్డి అధ్యక్షతన ఆదివారం జరిగిన కేంద్ర కమిటీ సమావేశంలో విద్యాసాగర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉండటమే ప్రధాన బలమన్నారు. ఆర్టీసీ కార్మికుల డిమాండ్ల పరిష్కారం కోసం ఎన్ఎంయుఏ చేపట్టే ప్రతి కార్యక్రమంలో ఏపీ ఎన్జీజీఓ సంఘం కలిసి నడుస్తుందన్నారు. ప్రభుత్వం తలపెట్టే ప్రతి సంక్షేమ పథకం అమలు చేయడంలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్రను ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఎవరు అధికారంలో ఉన్నప్పటికీ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు సజావుగా సాగేందుకు ప్రభుత్వానికి సహకరిస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. సంఘం రాష్ట్ర కార్యాలయ నిర్మాణం కోసం అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఏపీ ఎన్జీజీఓ, %ఋూజీూజ% సిద్ధంగా ఉందన్నారు. గత నాలుగు ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఆర్థిక, ఆర్థిక సమస్యలను సుదీర్ఘ కాలం పాటు పొడిగించకుండా పరిష్కారం కోసం నిర్దిష్ట కార్యాచరణ ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. %ూ=జ% కమిటీ ఏర్పాటు, %ణూ% ల మంజూరు, బకాయిల చెల్లింపుగా ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. ప్రధానంగా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో గత నాలుగేళ్లుగా నిలిచిపోయిన పదోన్నతులను పున ప్రారంభించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో 8000 పైగా ఉన్న ఉద్యోగుల ఖాళీలను భర్తీ చేయాలన్నారు. ఇటీవల ఆర్టీసీలో ప్రవేశపెడుతున్న విద్యుత్ బస్సులను ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీ సంస్థ కొనుగోలు చేయాలన్నారు వాటిలో ప్రభుత్వమే కార్మికులను నియమించాలన్నారు.. ప్రస్తుతం విద్యుత్ బస్సులను ప్రైవేట్ వ్యక్తులు, వ్యాపారులు కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకిస్తున్న విధానం పునః సమీక్షించాలన్నారు. గత ప్రభుత్వం నిలిపివేసిన స్టాఫ్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ స్కీమ్స్ విధానాన్ని ప్రభుత్వం సమీక్షించి లోటుపాట్లను సవరించి మళ్లీ అమలు చేయాలన్నారు. ఎన్.ఎం.యు.ఏ. రాష్ట్ర అధ్యక్షులు పీవీ రమణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పాటు అయిన కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా "మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం" పథకాన్ని దిగ్విజయంగా అమలు చేసేందుకు ఆర్టీసీ ఉద్యోగులు ప్రభుత్వానికి సంపూర్ణంగా సహకరిస్తారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ బస్సు డిపోలలో ఉన్న గ్యారేజీలను ఆధునికీకరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఎన్.ఎం.యు.ఏ. ప్రధాన కార్యదర్శి వై. శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి రాజేష్ కుమార్,ఉపాధ్యక్షులు శ్రీనివాసరాజు, సూర్యచంద్రరావు, పీవీ శివారెడ్డి, ఎన్.వి. రమణ, ఎన్. భాస్కర నాయుడు తదితరులతో సహా రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి అధ్యక్ష, కార్యదర్శులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జోరు వానలో సైతం కొనసాగిన సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం, మైలవరంనియోజకవర్గ శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్గారి సూచనలతో ఎన్టీఆర్ జిల్లా, మైలవరంనియోజకవర్గం జి.కొండూరు మండలం పినపాక గ్రామంలో స్దానిక తెలుగుదేశం పార్టీ నాయకులు 126 వ బూత్ పరిధిలోని అడవి లోయ, కడింపోతవరం, తదితర ప్రాంతాల్లో ప్రతి ఇంటికి వెళ్ళి రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సర కాలంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తల్లికి వందనం, దీపం పథకం అన్నదాత సుఖీభవ తదితర పథకాలను వివరించగా, గ్యాస్ సిలిండర్ల సబ్సిడీ డబ్బులు, అన్నదాత సుఖీభవ నిధులు వారి ఖాతాలో జమ అయినట్లు తెలిపి సంతోషం వ్యక్తం చేశారుప్రజలు గత కొన్ని రోజులుగా ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సారధ్యంలోని కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో అనేక కార్యక్రమాలు పూర్తి చేసి సుపరిపాలన అందించింది అని తెలియజేశారుకూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో అనేక కార్యక్రమాలు పూర్తి చేసి సుపరిపాలన అందించింది అని తెలియజేశారుఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాలి శ్రీనివాసరావు, కలేకూరి రవి కుమార్, బూత్ కన్వీనర్ నక్కనబోయిన సాంబశివరావు, కుటుంబ సాధికార సారధులు సింహాద్రి సాంబశివరావు, గుండమాల రవిబాబు, పెసరమల్లి రాజు, నక్కనబోయిన కిషోర్, ఎన్టీఆర్ జిల్లా ఐటిడిపి కార్యనిర్వహక కార్యదర్శి నక్కనబోయిన దుర్గా జగదీష్ మరియు తదితరులు పాల్గొన్నారు

# తెలుగు సినిమాల ఖ్యాతిని పెంచిన నటుడు బాలకృష్ణ

## నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి



తెలుగు చలనచిత్ర ఖ్యాతిని జాతీయస్థాయికి తీసుకెళ్లిన నటుడు నందమూరి బాలకృష్ణ అని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. ఉత్తమ తెలుగు సినిమా కేటగిరీలో బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరికి జాతీయ అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రపంచ స్థాయి నటులు బాలకృష్ణ అని అయన అన్నారు. వయస్సు పెరిగే కొద్ది బాలకృష్ణ యువకుడిగా మారిపోతున్నారని కోటంరెడ్డి అన్నారు. జాతీయ అవార్డు రావడంతో నర్తకి సెంటర్లో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ..రాష్ట్ర రాజకీయాలను సమూలంగా మార్చింది ఎన్టీఆర్ అయితే.. చలన చిత్ర రంగాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్ళిన ఘనత బాలకృష్ణకి దక్కుతుందన్నారు.. బసవతారకం హాస్పిటల్ ద్వారా నిరుపేదలకు మంచి వైద్యాన్ని అందిస్తున్న బాలకృష్ణ.. కళామతల్లి కోసం అనేక కార్యక్రమాలు చేస్తున్నారని వెల్లడించారు. ప్రత్యక్ష రాజకీయాలలోకి దిగి మూడుసార్లు ఎమ్మెల్యే అయిన ఏకైక సినీ నటుడు బాలకృష్ణ అంటూ ప్రశంసించారు. రాజధాని లో కూడా క్యాన్సర్ హాస్పిటల్ స్థాపించేందుకు బాలకృష్ణ రాజధాని లో కూడా క్యాన్సర్ హాస్పిటల్ స్థాపించేందుకు బాలకృష్ణప్రయత్నాలు చేస్తున్నారని.. త్వరలోనే హాస్పటల్ నిర్మాణం జరుగుతుందని కోటంరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. తనను నమ్ముకున్న వాళ్లు, అభిమానులు ప్రజలు బాగుండాలని నిరంతరం కోరుకునే బాలకృష్ణ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోటంరెడ్డి ఆకాంక్షించారు. బాలకృష్ణతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండటం తన పూర్వజన్మలో చేసుకున్న అదృష్టం అన్నారు. దేహంలో ఊపిరి ఉన్నంతవరకు బాలకృష్ణ వెంటే నడుస్తానని ఈ సందర్భంగా కోటంరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నందమూరి బాలకృష్ణ అభిమానులు తెలుగుదేశం పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ఏఐతో గంటలో శ్రీవారి దర్శనం అసాధ్యం మాజీ సీఎస్ ఎల్వీ సుబ్రమణ్యం

**తిరుమల:**
తిరుమలలో శ్రీవారి దర్శనం వేగంగా పూర్తయ్యేందుకు ప్రభుత్వం ఏఐ టెక్నాలజీ ప్రవేశపెట్టడంపై మాజీ సీఎస్ ఎల్వీ సుబ్రమణ్యం సంచలన కామెంట్స్ చేశారు. దర్శనంలో ఏఐ వినియోగాన్ని ప్రవేశపెట్టేందుకు ఏపీ ప్రభుత్వం, టీటీడీ చేస్తున్న ప్రయత్నాలను తప్పుబట్టారు. సామాన్యులు కేవలం గంట వ్యవధిలో తిరుమల వెంకటేశ్వరుని దర్శించుకోవడం అసాధ్యమని తెలిపారు. ప్రస్తుత విధానాన్ని మించి దర్శనంలో మార్పు చేసేందుకు అవకాశమే లేదని ఆయన స్పష్టం చేశారు. %ూ×% పేరుతో టీటీడీ ధనాన్ని వృథా చేయడం మంచిది కాదని సూచించారు.మాజీ సీఎస్ ఎల్వీ సుబ్రమణ్యం ఆదివారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శనం సమయంలో తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం తిరుమలలో ఏఐ టెక్నాలజీ వినియోగంపై కీలక వ్యాఖ్యలు చేశారు. సామాన్య భక్తులు కేవలం గంటలోనే దర్శించుకునేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగించడం అంటే టీటీడీ ధనాన్ని వృథా చేయడమేనని అన్నారు. ఆచరణ సాధ్యంకాని ఇలాంటి ప్రయత్నాలకు ప్రభుత్వ పాలకులు, టీటీడీ స్వస్తి పలకాలని హితవు పలికారు. అధిక భక్తులు.. తిరుమలలో ఉన్న ప్రత్యేక పరిస్థితులు త్వరిత దర్శనానికి సహకరించవని స్పష్టం చేశారు. ఇందుకు బదులుగా తిరుమలకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంపై దృష్టి పెట్టాలని సూచించారు.

## అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులుని కలిసిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రవి కొండపల్లి



భీమడోలు క్యాంపు కార్యాలయంలో ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అద్యక్షులు మరియు అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు గారిని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొండపల్లి రవి కలిసి గత వైసిపి ప్రభుత్వంలో టి నర్సాపురం ప్రాధమిక సహకార సొసైటీలో 100కోట్ల మేరకు అవినీతి జరిగిందని దీనిపై 51%ూ% విచారణ జరిపి సంభందింత అధికారిపై కేసు నమోదు చేసారని కానీ రైతులకు ఏలాంటి న్యాయం జరగలేదని చిన్న సన్నకారు రైతులు పిల్లల చదువుల కోసం, ఆరోగ్య అవసరాల కోసం మరియు భవిష్యత్తు అవసరాల దృష్ట్యా దాచుకున్న డిపాజిట్లు రాక చాలా ఇబ్బందులు పడుతున్నారని ఈ అవినీతి వలన లాభాల బాటలో వున్న సహకార సొసైటీ అప్పుల ఊబిలో చిక్కుకుందని ఈ అవినీతి వ్యవహారంపై యువనేత నారా లోకేష్ గారు యువగళం పాదయాత్రలో ప్రస్తావిస్తూ మన ప్రభుత్వం రాగానే సొసైటీ ప్రక్షాళన జరిపి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని తద్వారా రైతులలో భరోసా కలిగి గడిచిన ఎన్నికల్లో కూటమికి బ్రహ్మరథం పట్టారని ఈ అవినీతిపై విచారణ జరిపి రైతులకు న్యాయం చేసి సొసైటిని లాభలో బాటలో పెట్టాలని అదేవిధంగా 50సంవత్సరాల పైనుంచి టి నర్సాపురం బస్టాండ్ సమీపంలో ఎర్రచెరువు ప్రాంతంలో నివాసం వుంటున్న నిరుపేదలకు శాశ్వత ఇళ్ళ పట్టాలు మంజూరు చేసి రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని ఈ విషయంపై జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మరియు అధికారులతో మాట్లాడాలని కోరి వినతిపత్రం సమర్పించడం జరిగింది...

## శ్రీశైలం గేట్లు మూసివేత ఎగువ నుంచి తగ్గిన వరద ప్రవాహం



**నంద్యాల,**
ఎగువ నుంచి శ్రీశైలం డ్యాంకు వరద ప్రవాహం తగ్గింది. దీంతో జలాశయంలోని అన్ని గేట్లను ఆదివారం మూసేశారు. జూరాల, సుంకేసుల నుంచి 1,26,420 క్యూసెక్కుల వరద శ్రీశైలంలోకి వస్తోంది. కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుదుత్పత్తి ద్వారా 66,297 క్యూసెక్కుల నీటిని జూరాల, సుంకేసుల నుంచి 1,26,420 క్యూసెక్కుల వరద శ్రీశైలంలోకి వస్తోంది. కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుదుత్పత్తి ద్వారా 66,297 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 882.10 అడుగులకు చేరింది. 199.27 టీఎంసీల నీరుంది.

# గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో

## అనధికార నిర్మాణాలకు నోటీసులు



**గుంటూరు ,**
గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అనధికార నిర్మాణాలను నోటీసులు ఇచ్చి కూల్చి వేయాలని, నిర్దేశిత భవన నిర్మాణ ప్లాన్ లేకుండా, నిబంధనలు పాటించకుండా జరుగుతున్న నిర్మాణాలను ఉపేక్షించబోమని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ఆదివారం అరండల్ పేట, గుంటూరువారి తోట ప్రాంతాల్లో అనధికార కట్టాడాలు, బ్రాడీపేట, పట్టాభిపురం మెయిన్ రోడ్, జేకేసి కాలేజి రోడ్ ప్రాంతాల్లో రోడ్, డ్రైన్ ఆక్రమణలపై తీసుకోవాల్సిన చర్యలపై పట్టణ ప్రణాళికాధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో జిఎంసి నుండి నిర్దేశిత భవన నిర్మాణ ప్లాన్ తీసుకోకుండా లేదా ప్లాన్ కి భిన్నంగా నిర్మాణాలు చేస్తే పట్టణ ప్రణాళిక అధికారులు సదరు నిర్మాణదారులకు నోటీసులు ఇచ్చి, చట్ట ప్రకారం కూల్చి వేయాలన్నారు. అరండల్ పేట, గుంటూరువారి తోట ప్రాంతాల్లో అనధికార కట్టాడాలను గమనించి పట్టణ ప్రణాళిక అధికారులు, కార్యదర్శులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ ప్లాన్ మంజూరుకు అనేక నిబంధనలను సరళతరం చేసినప్పటికీ ప్లాన్ తీసుకోవడంలో నిర్లక్ష్యంగా ఉండే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. సచివాలయం పరిధిలో అనధికార, అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే పర్యవేక్షణ చేయాల్సిన సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు, అధికారులు ఏమి చేస్తున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేసి, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శంకర్ విలాస్ వంతెన పనులు దృష్ట్యా ఈ నెల 9 నుండి ప్రస్తుతం ఉన్న వంతెన కూల్చివేత పనులు ప్రారంభం కానున్న నేపధ్యంలో ట్రాఫిక్ ప్రత్యామ్నాయంగా ఉన్న రోడ్లు, డ్రైన్ల ఆక్రమణల తొలగింపుపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఆక్రమణల తొలగింపు వాహనాలు రాత్రి సమయాల్లో కూడా వార్డ్ ల వారీగా మెయిన్ రోడ్లపై పర్యటించి, ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పర్యటనలో ఏసిపి రెహ్మాన్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అక్క చెల్లెమ్మలు, ఆగస్టు 15 నుండి, స్త్రీశక్తి పథకం అమలు..!

**- ఆడపడుచులు ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోండి..!**

**- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్..!**

కలిగిరి ఆగస్టు 3

అక్క చెల్లెమ్మ లు ఆగస్టు 15 నుండి స్త్రీశక్తి పథకం అమలవుతుందని, ఈ పథకాన్ని ఆడపడుచులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ పేర్కొన్నారు.ఆదివారం కలిగిరి మండలం ఎరుకల రెడ్డి పాలెం గ్రామం లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మండలం మరియు గ్రామ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ పాల్గొని గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి అక్క చెల్లెమ్మలు, అన్నదమ్ములు, అవ్వ తాతలను,ఆప్యాయంగా పలకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సూపర్ సిక్స్ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్ లు, అన్నదాత సుఖీభవ, పథకాల గురించి ఆరా తీశారు. అన్ని పథకాలు అందుతున్నాయని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అద్భుతమైన పాలన అందిస్తున్నారని మహిళలు అవ్వ తాత లు అన్నదమ్ములు ఆనందం వ్యక్తం చేశారు. ఇల్లు లేని నిరుపేదలు, స్థానిక సచివాలయంలో, అర్జీలు అందజేసి అప్లై చేసుకోవాలన్నారు. హౌసింగ్ ద్వారా ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. స్థలం లేని వారికి కూడా రెవెన్యూ అధికారులు స్థలాన్ని మంజూరు చేస్తారని తెలిపారు. పి- 4 విధానంలో, నాలుగు బంగారు కుటుంబాలను దత్తకు తీసుకుంటానని ఆ గ్రామానికి చెందిన షేక్ ఖాజా మస్తాన్ తెలియజేయగా ఆయనను ప్రత్యేకంగా ఎమ్మెల్యే అభినందించారు. ఇటువంటి దాతలు ఇంకా ముందుకు రావాలని బంగారు కుటుంబాలను



దత్తకు తీసుకోవాలని తెలియజేశారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పేదరికం నుండి బయట పడాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, రావుల కొల్లు సర్పంచ్ పీవీ నాయుడు, బొల్లినేని వెంకట రామారావు, చేవూరు జనార్దన్ రెడ్డి, మస్తాన్ రెడ్డి, గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

# 20ఇయర్స్ జైలు ప్లానింగ్ అంటే.. హత్యలు చేస్తావా

**- అలాంటి ఆలోచనలు మానుకో ప్రకాష్ రెడ్డి.. జాగ్రత్తగా ఉండు**

**- చరిత్రను వక్రీకరించి రెచ్చగొడుతున్నావ్.. పరిటాల సునీత ఆగ్రహం**

**- నీలాగా మీ అధినేతకు, మీ ఛానల్ కు విలువలు - విశ్వసనీయతలు లేవు**

**- మహిళల్ని కించపరిచిన వారికి పరామర్శలా.. జగన్ పై సునీత మండిపాటు**

20సంవత్సరాల పాటు జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానంటూ ప్రకాష్ రెడ్డి బహిరంగంగా మాట్లాడుతున్నారంటే.. మళ్లీ హత్యలు చేసేందుకు సిద్ధమైనట్టు కనిపిస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి చేసిన వ్యాఖ్యల మీద ఆమె తీవ్రంగా స్పందించారు. తన క్యాంప్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ 20ఏళ్లు జైలులో ఉండాలంటే హత్యలు చేసే వెళ్లాలి.. అలాంటి ఆలోచనలు ఏమైనా ఉంటే మానుకొని జాగ్రత్తగా ఉండు ప్రకాష్ రెడ్డి అంటూ హెచ్చరించారు. మేము నీలాగా ఆలోచిస్తే.. నువ్వు ఇంత స్వేచ్ఛగా మాట్లాడగలుగుతావా అని ప్రశ్నించారు. గతంలో జరిగిన చరిత్రను వక్రీకరిస్తూ... మీ పార్టీ నాయకులు, కార్యకర్తలను రెచ్చగొడుతున్నావంటూ మండిపడ్డారు. పరిటాల రవి తన ప్రాంతానికి ఏం చేశారు.. ప్రజలకు ఎలాంటి పరిస్థితుల్లో అండగా నిలిచారన్నది ఎవర్నడిగినా చెబుతారన్నారు. నువ్వు చేసిన పాపాలు పండాయని.. జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. మా ప్రభుత్వంలో అంతా చట్ట ప్రకారం ఉంటుంది కాబట్టే.. నీ జైలు బాటకు కాస్త సమయం పడుతోందన్నారు. మేము నీలా అధికారాన్ని అడ్డం పెట్టుకుని.. దౌర్జన్యాలు, దోపిడీలు చేయలేదన్నారు. నన్ను చూసి ప్రజలు, టీడీపీ నాయకులు భయపడటం లేదని.. తప్పు చేసి నీలాగా తప్పించుకుని తిరుగుతున్న వారే భయపడుతున్నారన్నారు. తప్పులు చేసి, దౌర్జన్యాలు, బెదిరింపులకు పాల్పడే వారికి ఎప్పటికీ నేను నా కుమారుడు సింహస్వప్నమేనని.. ఇందులో ఎలాంటి మార్పు ఉండదన్నారు. అది మాకు పరిటాల రవి నుంచి వారసత్వంగా వచ్చిందన్నారు. మేము ఎవర్నైనా బెదిరించి ఉంటే చూపించాలని సవాల్ విసిరారు. రైతుల గురించి ప్రేమ ఒలకబోస్తున్న నువ్వు ఐదేళ్లలో ఎందుకు పేరూరు ప్రాజెక్టు విషయంలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని నిలదీశారు. రాక్రీట్ సంస్థ ద్వారా పేదలు, ప్రభుత్వ సొమ్ము దోపిడీ చేసి.. ఇప్పుడు తగుదనమ్మా అంటూ బయలుదేరావని విమర్శలు చేశారు. ఇప్పటికైనా హత్యా రాజకీయాలు, రెచ్చగొట్టే చర్యలు మానుకుని.. ప్రజలకు ఏం చేస్తున్నామన్న దానిపై మాట్లాడితే బాగుంటుందని సునీత హితవు పలికారు.



**మహిళల్ని కించపరిచిన వారికి పరామర్శలా**

మాట్లాడితే విలువలు - విశ్వసనీయత అనే జగన్ రెడ్డి ఒక మహిళా ఎమ్మెల్యేను సభ్య సమాజం తలదించుకునేలా ఒక వ్యక్తి మాట్లాడితే.. అతన్ని పరామర్శించేందుకు నెల్లూరు జిల్లాకు వెళ్లారని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డిని ఎందుకు పరామర్శించేందుకు వెళ్లావో సూటిగా సమాధానం చెప్పగలవా అంటూ నిలదీశారు. పైగా అక్కడికి వెళ్లి నిస్సిగ్గుగా ప్రభుత్వంపై నిందలు వేసిన జగన్ రెడ్డి తీరు చూసిన మహిళలు అసహ్యించుకున్నారన్నారు. మహిళలను గౌరవించలేని వైసీపీ పార్టీని చూసి ప్రజలు ఛీదరించుకుంటున్నారని.. ఒక్క సారి ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. ఆస్తి కోసం తల్లి, చెల్లి మీద వేసిన కేసులో విజయం సాధించిన వీరుడు లా కనీసం మానవత్వం లేకుండా ప్రచారం చేసుకుంటున్న నీకు విలువలు, విశ్వసనీయత ఉన్నాయా అని నిలదీశారు. సాక్షి పత్రికలో వస్తున్న వార్తలు చూస్తుంటే జనం అసహ్యించుకుంటున్నారని.. ఇది విలువలు గురించి మాట్లాడే భారతి రెడ్డికి తెలుసా అని ప్రశ్నించారు. బంగారుపాళ్యంలో రైతుల కష్టం మామిడి కాయలు దొంగలించి, తొక్కించిందే చాలక మద్దతు ధర లేక బంగారుపాళ్యంలో రైతుల కష్టం మామిడి కాయలు దొంగలించి, తొక్కించిందే చాలక మద్దతు ధర లేకరైతులు పారబోశారంటూ తప్పుడు ప్రచారం చేశారన్నారు. పరిశ్రమలకు భూములు కేటాయించినా, ఉచితంగా ఇసుక సరఫరా చేస్తున్నా, మద్యం కుంభకోణంలో వైసీపీ నాయకులు అడ్డంగా నోట్ల కట్టలతో దొరికినా, అరాచకాలతో ఐదేళ్లు వైసీపీ నేతలు పేట్రేగిపోయినా ఒక్క రోజైనా మీ పత్రికలో వార్త వచ్చిందా అంటూ నిలదీశారు. అసలు జగన్ రెడ్డి మొదలుకొని ఆ పార్టీకి సంబంధించిన కరపత్రిక సాక్షి వరకు ఆ పార్టీలో వారికి ఎవరికీ విలువలు, విశ్వసనీయత లేవని సునీత అన్నారు...

# 'రెవెన్యూ లోటును సర్దుబాటు చేసుకుంటాం

అమరావతి,

'రెవెన్యూ లోటును సర్దుబాటు చేసుకుంటాం. వినియోగదారుడిపై భారం వేయం' అని ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ స్పష్టం చేశారు. శనివారం ఆయన ఓ ప్రకటన చేశారు. 'ప్రతి ఐదేళ్లకు ఒకసారి రాష్ట్ర విద్యుత్తు పంపిణీ సంస్థల ఆదాయ వ్యయాల నివేదికను సమీక్షించే విధానం 2006-07 నుంచి అమలులోకి వచ్చింది. ఆమేరకు రాష్ట్ర విద్యుత్తు నియంత్రణ మండలికి రెవెన్యూ గణాంకాలను సమర్పించాలి. అందులో భాగంగానే 2019-20 నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరం వరకూ ఆర్థికాంశాల నివేదికను ఈఆర్‌సీకి అందజేశాం. నివేదికలో పేర్కొన్న రెవెన్యూ లోటును వచ్చే వార్షిక ఆదాయ వ్యయాల



నివేదిక(ఏఆర్ఆర్)లో సర్దుబాటు చేసుకుంటాం. ఈ నివేదికలపై ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన అభ్యంతరాలను కూడా పరిగణనలోనికి తీసుకుంటాం. ఈఆర్‌సీ ఇచ్చిన నోటీసుకు ప్రభుత్వ నిర్ణయాన్ని 29న వెల్లడిస్తాం' అని విజయానంద్ పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో జనసేన నాయకుడు మృతి

పి.గన్నవరం,

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముంగండలో జరిగిన రోడ్డు ప్రమాదంలో జిమ్ నిర్వహకుడు, జనసేన నాయకుడు కత్తుల శ్రీనివాసరావు(35) మృతి చెందారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. వై.కొత్తపల్లి గ్రామా నికి చెందిన జనసేన నాయకుడు శ్రీనివాసరావు గత కొంతకాలంగా పోతవరంలో జిమ్ నిర్వహి స్తున్నాడు. ఈక్రమంలో ఆదివారం మధ్యాహ్నం ద్విచక్ర వాహనంపై వై.కొత్తపల్లి వెళ్తుండగా మార్గం మధ్యలో ముం గండ ముత్యాలమ్మ గుడి సమీపం లోకి వెళ్లే సరికి కుక్క అడ్డు రావడంతో అదుపుతప్పి సమీపం లో ఉన్న గోడను ఢీకొన్నా డు. దీంతో తలతో పాటు శరీరభాగా లకు బలమైన గాయాలు కావడంతో అంబాజీ పేటలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం అమలాపురం కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సలహామేరకు వైద్యం నిమిత్తం కాకినాడ తరలించడంతో ఆసుపత్రికి తీసుకువెళ్లేసరికి శ్రీను మృతిచెందాడు. ఆయ ద్విచక్ర వాహనంపై వై.కొత్తపల్లి వెళ్తుండగా మార్గం మధ్యలో ముం గండ ముత్యాలమ్మ గుడి సమీపం లోకి వెళ్లే సరికి కుక్క అడ్డు రావడంతో అదుపుతప్పి సమీపం లో ఉన్న గోడను ఢీకొన్నా డు. దీంతో తలతో పాటు శరీరభాగా లకు బలమైన గాయాలు కావడంతో అంబాజీ పేటలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం అమలాపురం కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సలహామేరకు వైద్యం నిమిత్తం కాకినాడ తరలించడంతో ఆసుపత్రికి తీసుకువెళ్లేసరికి శ్రీను మృతిచెందాడు. ఆయ నకు భార్య, ఇద్దరు కవల పిల్లలు ఉన్నారు. శ్రీను అకాలమరణంతో వై.కొత్తపల్లిలో విషాధ చాయ లు అలుముకున్నాయి. మృతదేహాన్ని అమ లాపు రం ప్రభుత్వాసుప త్రికి తరలించి కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ బి.శివకృష్ణ తెలి పారు. స్థానిక ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ శ్రీను పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నానని తెలిపారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex,
Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in